# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

హైదరాబాద్ (తేదీ) 28-03-2026 (వారం) శనివారం సంపుటి: 02 || సంచిక:85 || పేజీలు–6

www.ekaburu.com




## కల్యాణ వైభోగమే..

- వైభవంగా సీతారాముల కల్యాణం
- భద్రగిరిలో పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి
- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు
- ఆలయ విస్తరణ పనులను ప్రారంభించిన ముఖ్యమంత్రి
- నేడు శ్రీరామ పట్టాభిషేకం.. హాజరుకానున్న గవర్నర్

ఈకబురు, భద్రాద్రి కొత్తగూడెం: దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు జానకీరాములకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ వేడుకను ప్రత్యక్షంగా చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు భద్రాచలం తరలి వచ్చారు.

మధ్యాహ్నం 12 గంటలకు..

శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో మిథిలా స్టేడియానికి సీతారాములను తీసుకువచ్చారు. ఆ తర్వాత వేదస్వస్తితో వివాహ వేడుకలు ప్రారంభిస్తూ ముందుగా విశ్వక్సేన పూజ నిర్వహించారు. ఆపై వరుసగా పుణ్యాహవచనం, శ్రీయోద్వాహం, యోక్త్రాబంధనం, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటల సమయాన అభిజిత్ లగ్నంలో వధూవరులైన సీతారాముల తలలపై జీలకర్ర, బెల్లం ఉంచారు. 12:11 గంటల సమయంలో మాంగళ్యధారణ జరగగా ఆపై తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు.

మిగతా 2లో




## 'టీమ్ ఇండియా'గా పనిచేద్దాం

- సహకారం, సమన్వయమే మన బలం
- సమాచారం పంచుకోవాలి, ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవాలి
- ప్రస్తుత సవాల్‌ను కచ్చితంగా అధిగమిస్తాం
- ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం చాలా ముఖ్యం
- ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ
- రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వర్చువల్ భేటీ

మిగతా 2లో

ఈ-కబురు, న్యూఢిల్లీ: పశ్చిమాసియా పరిణామాలు, ప్రపంచ అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మన దేశంలో ఆర్థిక, వాణిజ్య స్థిరత్వాన్ని కొనసాగించడానికి, ఆహార భద్రతను విఘాతం కలగకుండా చూడడానికి, ప్రజల ప్రయోజనాల పరిరక్షణకు, పరిశ్రమలు, సప్లై చైన్లను బలోపేతం చేయడానికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ వివరించారు. ఆయన శుక్రవారం రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. తాజా పరిస్థితిపై విస్తృతంగా చర్చించారు. ఆయా రాష్ట్రాల సన్నద్ధత, ప్రణాళికలను సమీక్షించారు.



2

### అయోధ్యలో వైభవంగా రామనవమి వేడుకలు

ఈ-కబురు,ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. బాలరాముడిని దర్శించుకునేందుకు దేశ విదేశాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు బాలరాముడి నుదుటిపై సూర్య తిలకం ప్రసరించింది.



6

### వచ్చేసింది.. ఐపీఎల్ మెరుపుల మేళా

మా జట్టు గొప్పంటే మా జట్టు గొప్ప అనే పంతాలు.. ఈసారి మా టీమ్‌దే టైటిల్ అనే పందేలు.. సాయంత్రం కాగానే క్రికెట్ ప్రేమికులందరినీ టీవీల ముందు కూర్చోబెట్టే

## ఏఐ సవాళ్లకు తెలంగాణ రైజింగ్ వ్యూహం



- ఏఐ కంపెనీలు 'పీపుల్ క్రెడిట్స్' విధానం అమలు చేయాలి
- హార్వర్డ్ వర్సిటీ సింపోజియంలో సీఎం రేవంత్‌రెడ్డి
- హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా పాల్గొన్న ముఖ్యమంత్రి

మిగతా 2లో

## ఏప్రిల్ 25న రాజకీయ పార్టీ ప్రకటిస్తాం



### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

ఈ-కబురు, నిజామాబాద్ :

తెలంగాణ జాగృతి సంస్థ ను రాజకీయ పార్టీగా మార్చబోతున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఏప్రిల్ 25 వ తారీఖున మేడ్చల్ లోని మునీరాబాద్ వేదికగా పార్టీ ఆవిర్భవ సభ ఉంటుందన్నారు.

మిగతా 2లో

## ధరల మంటకు ఉపశమనం



- పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం కుదింపు
- లీటర్‌కు రూ.10 చొప్పున తగ్గింపు..
- చమురు కంపెనీలకు తగ్గనున్న భారం
- వినియోగదారులపై ప్రభావం పడకుండా కేంద్రం చర్యలు

ఈకబురు, దిల్లీ: పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగిపోతున్న వేళ భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొంది. పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న అదనపు ఎక్సైజ్ డ్యూటీని భారీగా తగ్గించింది. పెట్రోల్‌పై సుంకాన్ని లీటర్‌కు రూ.13 నుంచి రూ.3కు తగ్గించింది. డీజిల్‌పై లీటర్‌కు విధిస్తున్న రూ.10 సుంకాన్ని పూర్తిగా తొలగించింది.

02



04

### నేపాల్ 47వ ప్రధానిగా బాలెన్ ప్రమాణం



### రైతుకు ప్రత్యామ్నాయ భూమి రాజ్యాంగ హక్కు

- రైతును 20 ఏళ్లు వేచి ఉండేలా చేయడం రాజ్యాంగ విరుద్ధం
- 4 నెలల్లోగా ప్రత్యామ్నాయ భూమిని భౌతికంగా అప్పగించండి.. హైకోర్టు విస్పష్ట తీర్పు..
- ప్రభుత్వం, అధికారుల తీరుపై తీవ్ర వ్యాఖ్యలు
- ఇది సర్కార్ తన బాధ్యతను విస్మరించడమే

04



### అమెరికా కరెన్సీ నోట్లపై ట్రంప్ సంతకం

చరిత్ర సృష్టించనున్న అధ్యక్షుడు

ఈ-కబురు,వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చరిత్ర సృష్టించనున్నారు.

02



## తల్లిదండ్రుల్ని పట్టించుకోకుంటే.. ఉద్యోగి జీతంలో 15% కోత

**నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ**

**నేడు అసెంబ్లీలో తెలంగాణ ఉద్యోగుల జవాబుదారీతనం, పర్యవేక్షణ బిల్లు-2026**

ఈకబురు,హైదరాబాద్: రాష్ట్రంలోని వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ, యోగక్షేమాల కోసం రాష్ట్రప్రభుత్వం కీలక బిల్లు సిద్ధం చేసింది. శనివారం శాసనసభలో 'తెలంగాణ ఉద్యోగుల జవాబుదారీతనం, పర్యవేక్షణ బిల్లు2026'ను ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లుతో ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థలు,

మిగతా 4లో

## ఇరాన్ అణుకేంద్రాలపై దాడులు

- రెండింటిని బాంబులతో లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్
- రేడియేషన్ వెలువడకపోవడంతో తప్పిన పెను ముప్పు
- ప్రతీకార దాడులకు టెహ్రాన్ సిద్ధం!
- పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, అమెరికా అనుబంధ పరిశ్రమలను ఖాళీ చేయాలని ఉద్యోగులకు హెచ్చరిక
- శాంతి చర్చలపై తొలగని సందిగ్ధత
- హర్మూజ్‌ను తెరిచేందుకు ఇచ్చిన గడువును ఏప్రిల్ 6 వరకూ పొడిగించిన ట్రంప్
- పశ్చిమాసియాకు మరో 10 వేలమంది సైనికులను తరలించనున్న అమెరికా!

ఈకబురు, దుబాయ్: పశ్చిమాసియాలో యుద్ధం రోజురోజుకూ మరింత విధ్వంసకర రూపాన్ని సంతరించుకుంటోంది. ఇరాన్ అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ శుక్రవారం వైమానిక దాడులు చేసింది. ఆ దేశంలో దాడుల ఉద్ధృతిని మరింత పెంచుతామనీ ప్రకటించింది. ఈ పరిణామాలపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న టెహ్రాన్.. పశ్చిమాసియా వ్యాప్తంగా అమెరికా, ఇజ్రాయెల్ అనుబంధ పరిశ్రమలు, కంపెనీలపై భీకర దాడులకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.



04

## మరో ఐదు ఎస్400లు!

రూ.2.38 లక్షల కోట్ల ఆయుధాల కొనుగోలుకు రక్షణశాఖ ఆమోదం

ఈకబురు,దిల్లీ: భారత సైనిక దళాల బలాన్ని మరింత పెంచుతూ రక్షణశాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. రష్యా నుంచి ఐదు ఎస్ 400 గగనతల రక్షణ వ్యవస్థలను సమకూర్చుకోవడానికి పచ్చజెండా ఊపింది.



04

## ఏప్రిల్ 25న రాజకీయ పార్టీ ప్రకటిస్తాం



అదే రోజు పార్టీ జెండా, అజెండా ప్రకటిస్తామని చెప్పారు. శ్రీరామ నవమి సందర్భంగా తన మెట్టినిల్లు నిజామాబాద్ నుంచి కవిత ఈ ప్రకటన చేశారు. తెలంగాణ భవిష్యత్ ను మార్చే దారి దీపంలా జాగృతి పార్టీ ఉంటుందన్నారు. సర్వోదయ తెలంగాణ కోసం తాము పనిచేస్తాని స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి యే మన రాష్ట్ర ప్రాంతీయ పార్టీగా, ప్రతి ఒక్కరి ఇంటి పార్టీగా ఉంటుందన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు చేయగానే ఎవరికీ బీ టీమ్ అంటూ విమర్శలు చేసే సంస్కృతి ఉండటం బాధాకరమని చెప్పారు. తమ పార్టీ ఎవరికీ బీ టీమ్ కాదని...తమదే తెలంగాణలో నంబర్ వన్ పార్టీ అవుతుందని చెప్పారు. కుల, మత, వర్గాలకు అతీతంగా సర్వ జనుల కోసం పనిచేస్తామని చెప్పారు. సర్వజనుల్లో వెలుగులు నింపేలా సర్వోదయ తెలంగాణ కోసం తమ పార్టీ పనిచేస్తుందన్నారు. తమ అజెండా ప్రాక్టికల్ గా, ప్రజల ఆమోదం పొందే విధంగా ఉంటుందన్నారు. ఇప్పటికే 50 కమిటీలు వేయటంతో పాటు మేధావులతోనూ చర్చలు జరుపుతున్నామని చెప్పారు. తెలంగాణ ప్రజలు కూడా కొత్తగా ఏర్పాటు చేయబోయే తమ పార్టీ ఏ విధంగా పనిచేయాలో సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. తమ ఫోకస్ అంతా కూడా తెలంగాణ మీదనే ఉంటుందని కవిత స్పష్టం చేశారు. రాజకీయ పార్టీకి ఈగో ఉండకూదన్నారు. గతంలో తనను విమర్శించిన వారైనా సరే తెలంగాణ కోసం పనిచేసే ఉద్దేశం ఉంటే కలిసి రావాలని పిలుపునిచ్చారు. తాను ఏదైనా పని పట్టుకుంటే ఫలితం వచ్చే వరకు కూడా వదిలి పెట్టనని... తెలంగాణ కోసం ఏర్పాటు చేసే రాజకీయ పార్టీ ద్వారా కూడా తెలంగాణ భవిష్యత్ ను మార్చే వరకు పోరాడుతానని చెప్పారు. అవసరమైతే ఢిల్లీలో లాబీయింగ్ చేయగలనని...గల్లీలో కూడా కష్టపడతానని కవిత చెప్పారు. శ్రీరామనవమి సందర్భంగా ఆ శ్రీరాముడి స్ఫూర్తితో పార్టీ ప్రకటన చేస్తున్నానని అన్నారు. పాలన పై ప్రజాభిప్రాయం తీసుకొని వైఫల్యాలను మార్చుకున్న వ్యక్తి శ్రీరామ చంద్రుడని కవిత గుర్తు చేశారు. శ్రీరామ నవమి రోజు చేసిన పార్టీ ప్రకటన నుంచి పార్టీ ఆవిర్భావం నాటికి ఇంకా 28 రోజులు ఉన్నాయని అన్నారు. ఈ 28 రోజుల్లో అభ్యుదయ, సామాజిక తెలంగాణ కోసం మేధావులతో చర్చలు చేస్తామన్నారు. పార్టీ ఆవిర్భావ సభ నాటికి కాశీకి వెళ్లి శివుడికి అభిషేకం చేస్తామని చెప్పారు. ఆ తర్వాత పార్టీ ఆవిర్భావ సభ ఉంటుందన్నారు. తాను ముహూర్తాలను నమ్ముతానని...అందుకే శ్రీరామనవమి రోజు పార్టీ ప్రకటన చేశానన్నారు. కాలనుగుణంగా పనులు చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని నమ్ముతున్నానని కవిత చెప్పారు.

--సబ్బండ వర్గాలు సభకు విచ్చేయండి.

ఏప్రిల్ 25న జరిగే పార్టీ ఆవిర్భావ సభకు సబ్బండ వర్గాలు రావాలంటూ కవిత ఆహ్వానించారు. తెలంగాణ వచ్చిన 12 ఏళ్ల తర్వాత కూడా నీళ్లు, నిధులు, నియామకాలను సంపూర్ణంగా సాధించుకోలేకపోవటం బాధాకరమన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన ఆ తర్వాత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కూడా ఇంకా మనం మౌలిక సదుపాయాల కోసం కూడా పోరాటం చేసే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ కూడా బస్సు ప్రమాదాలు, కుక్క కాట్లు, మక్క కొనుగోలు సెంటర్లు వంటి వాటి కోసం కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాల్సిన పరిస్థితి ఏంటనీ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అయ్యే వరకు ఒక విధంగా ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒక విధంగా ప్రవర్తించటం కొత్త రాజకీయ ఒరవడిగా మారిందన్నారు. ఈ పరిస్థితిని మార్చాలంటే ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరముందన్నారు. ఇచ్చిన మాట అమలు చేయకపోయినా సరే ప్రజలు పట్టించుకోవరన్న ధైర్యం రాజకీయ నాయకుల్లో ఉందన్నారు. ఆ విధానం పోవాలంటే ప్రజలు ప్రశ్నించాల్సిన అవసరముందని చెప్పారు. ప్రతిపక్షంలో ఉంటే క్రిటిసిజం, అధికారంలోకి వస్తే ఎస్కేపిజం అన్నట్లుగా రాజకీయ నాయకుల వైఖరి ఉందని విమర్శించారు. ఇలాంటి రాజకీయాల నుంచి తెలంగాణ భవిష్యత్ ను మార్చాల్సిన అవసరముందని ఆమె చెప్పారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, కార్మికులు ఇలా అన్ని వర్గాల కోసం జాగృతి గత 20 సంవత్సరాలుగా పనిచేసిందని కవిత గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ప్రజల కోసం పనిచేసేందుకు అన్ని వర్గాల ఆశీర్వాదం కావాలని ఆమె కోరారు. ఏప్రిల్ 25 న జరిగే పార్టీ ఆవిర్భావ సభకు ప్రతి ఒక్కరూ విచ్చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

--ఫలితం వచ్చే వరకు పట్టు వదలా..

ఏదైనా పని పట్టుకుంటే ఫలితం వచ్చే వరకు తాను వదలనని కవిత చెప్పారు. గత 20 ఏళ్లుగా జాగృతి సంస్థ పనిచేస్తుందని గుర్తు చేశారు. రాష్ట్రం వచ్చాక, రాకముందు...బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు, లేనప్పుడు కూడా తాను ప్రజల కోసం పనిచేశానని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా 350 మంది రైతులకు జాగృతి సంస్థ తరపున నాలుగేళ్ల పాటు నెలకు రూ. 2500 పెన్షన్ ఇచ్చామని గుర్తు చేశారు. నిజామాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో నిజామాబాద్, పెద్దపల్లి రైల్వే లైన్ ను మూడేళ్లలో పూర్తి చేయించానని కవిత చెప్పారు. 25 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనిని తాను చేయిస్తానని చెబితే అంతా నవ్వారని కానీ తాను ఆ పనిని పూర్తి చేశానని చెప్పారు. నిజామాబాద్ ప్రజల ఆశీర్వాదంతో ఎంపీగా పార్లమెంట్ కు వెళ్లానని...వారి దయతోనే ఎన్నో పనులు చేసే అవకాశం, ఎందరో పెద్ద వాళ్లు పరిచయమాయ్యారన్నారు. ప్రజల కోసం అవసరమైతే ఢిల్లీలో లాబీయింగ్ చేస్తానని...గల్లీలో కష్టపడతానని చెప్పారు. నిజామాబాద్ వేదిక గా పుట్టిన ఏ ఆలోచన అయిన సరే సక్సెస్ అయ్యిందని...తమ పార్టీ ఆలోచన కూడా కచ్చితంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్ కోడలిగా తనకు ఇందూరు ప్రజల ఆశీర్వాదం కావాలన్నారు. తెలంగాణ సోయి లేకపోవటంతోనే బీఆర్ఎస్ ఆదరణ కోల్పోయిందని చెప్పారు. తమ ఫోకస్ అంతా కూడా తెలంగాణ కోసమేనని చెప్పారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే కచ్చితంగా తెలంగాణ రాజకీయాలను మార్చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుల అనుభవాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం ఉపయోగించుకుంటామని అన్నారు. అదే విధంగా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరే వరకు పోరాటం చేస్తామని చెప్పారు. మన జీవితాన్ని శాసించే రాజకీయాల్లోకి ప్రతి ఒక్కరూ అడుగు పెట్టాలని కవిత కోరారు. రాజకీయాలు రాకెట్ సైన్స్ కాదని అందరూ రాజకీయాల్లోకి వచ్చి మార్పు తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాజకీయాల్లో మార్పు తెచ్చే వరకు కూడా పట్టువదలకుండా పోరాటం చేస్తానని ఆమె చెప్పారు.

## ‘టీమ్ ఇండియా’గా పనిచేద్దాం



దేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖూ, అరుణాచల్‌ప్రదేశ్ సీఎం పెమా ఖండూ తదితరులు హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల సీఎంలు పాల్గొనలేదు.

బోయే రోజుల్లో ఎలాంటి అనూహ్య పరిస్థితులు ఎదురైనా సరే ఎదుర్కోవడానికి మనమంతా ‘టీమ్ ఇండియా’ స్ఫూర్తితో కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పశ్చిమాసియాలో యుద్ధం మొదలైన తర్వాత ప్రధాని మోదీ రాష్ట్రాల సీఎంలతో భేటీ కావడం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సవాల్‌ను మనం కచ్చితంగా అధిగమిస్తామని ధీమా వ్యక్తంచేశారు. కోవిడ్-19 మహమ్మారి ఉధృతి సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి ఆ సంక్షోభాన్ని ఎదుర్కొన్నాయని గుర్తుచేశారు.

ప్రతికూల పరిణామాలను ఎదుర్కొన్న అనుభవం మనకు ఉందన్నారు. తాజా సంక్షోభం పట్ల మన ప్రతిస్పందన వేగంగా ఉండాలంటే సమాచారం పంచుకోవాలని, ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రాలు సైతం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. సప్లై చైన్లు సజావుగా పనిచేసేలా చూడాలని, సరుకుల అక్రమ నిల్వలు, రవాణా, అక్రమార్జనపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఇంధనం, సరుకుల సరఫరాలో అంతరాయాలను నివారించడానికి పరిపాలనా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. నిత్యావసరాల సరఫరా పట్ల ఆందోళన తలెత్తకుండా ప్రజలకు వాటిని అందుబాటులో ఉంచాలని చెప్పారు.

ఎరువులపై ముందస్తు ప్రణాళిక అవసరం

పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయని, అందుకే నిరంతర పర్యవేక్షణ అవసరమని ప్రధాని మోదీ వెల్లడించారు. కేంద్రం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం ప్రతిరోజూ పరిస్థితులను సమీక్షిస్తోందని పేర్కొన్నారు. రైతాంగానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్‌కు ముందు ఎరువుల నిల్వ, పంపిణీని పర్యవేక్షించడానికి ముందస్తు ప్రణాళిక అవసరమని స్పష్టంచేశారు. ప్రజల్లో భయాందోళనకు తావులేకుండా వారికి ఎప్పటికప్పుడు సరైన సమాచారాన్ని అందించాలన్నారు.

తప్పుడు సమాచారం, వదంతుల వ్యాప్తిని అరికట్టాలన్నారు. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తేల్చిచెప్పారు. అలాగే నౌక రవాణా, నిత్యావసర వస్తువుల సరఫరా, సముద్ర కార్యకలాపాలకు సంబంధించి తలెత్తే సవాళ్లను పరిష్కరించేందుకు సరిహద్దు, తీరప్రాంత రాష్ట్రాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని వివరించారు. ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం చాలా ముఖ్యమని ప్రధానమంత్రి ఉద్బోధించారు.

సహకారం, సమన్వయమే మన బలమని ఉద్ఘాటించారు. ఈ వర్చువల్ సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షాతోపాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, ఉత్తరప్ర

## కల్యాణ వైభోగమే..



12-40 గంటల సమయాన హారతి ఇవ్వడంతో కల్యాణ క్రతువు ముగిసింది. సీఎం సతీమణి గీతతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్కతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

మహా సంకల్పం సమయంలో వచ్చిన సీఎం

భద్రగిరి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి భూమి పూజ నిర్వహించే సమయాన కల్యాణ మండపం వద్ద వరపూజ కార్యక్రమం జరుగుతోంది. అందులో భాగంగా పాద ప్రక్షాళన, మధుపర్కం, నూతన వస్త్రాల సమర్పణ, ఆభరణాల అలంకరణ చేయాల్సి ఉంది. అయితే మధుపర్కం సమయానికి కూడా సీఎం కల్యాణ మండపం దగ్గరకు రాకపోవడంతో తదుపరి కార్యక్రమమైన మహా సంకల్పాన్ని ఉదయం 11-37 గంటలకు మొదలెట్టారు. కాగా సీఎం 11-41 గంటలకు కల్యాణ మండపం దగ్గరకు చేరుకున్నారు. అనంతరం 11-46 గంటలకు నూతన వస్త్రాలను సీఎం దంపతులతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు సమర్పించారు.

**గోత్రాలు అవే...**

కల్యాణం సందర్భంగా సీతారాముల గోత్రాల విషయంలో నెలకొన్న వివాదం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దీనిపై కల్యాణం జరిపించే వైదికులు స్పందించారు. కన్యావరణం సందర్భంగా గోత్రాలు చెప్పే విషయంలో శ్రీరాముడికి నారాయణుడి గోత్రమైన అచ్యుత గోత్రాన్ని, సీతమ్మ వారికి లక్ష్మీదేవి గోత్రమైన సౌభాగ్య గోత్రాన్ని చెప్పారు. రామదాసు కాలం నుంచి ఇవే గోత్రాలు చెబుతున్నారని, ఇకపై కూడా ఇవే గోత్రాలను చదువుతామని, ఇందులో మార్పు ఉండబోదని స్పష్టం చేశారు.

రూ.351 కోట్లతో అభివృద్ధి పనులు

ఉదయం 10-45 గంటలకు సారపాకలోని హెలిప్యాడ్‌కు సీఎం చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా భద్రాచలం ఆలయానికి చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత రూ.351 కోట్లతో చేపట్టే ఆలయ విస్తరణ, పునరుద్ధరణ, పుష్కరఘాట్ విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన పనులకు భూమి పూజ నిర్వహించారు. వచ్చే పుష్కరాల నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా చెప్పారు. సీఎం రాక సందర్భంగా పోలీసులు ఆంక్షలు విధించడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. నిలువ నీడ, మంచినీటి కోసం అల్లాడిపోయారు.

నేడు పట్టాభిషేకానికి గవర్నర్

కల్యాణం ముగిసిన మరుసటి రోజు భద్రాచలంలో శ్రీరాముడికి పట్టాభిషేకం జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ మేరకు శనివారం జరిగే వేడుకకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా ముఖ్యఅతిథిగా రానున్నారు. ఇందుకోసం మిథిలా స్టేడియంలో దేవాదాయ శాఖ ఏర్పాట్లు పూర్తిచేసింది.



## అమెరికా కరెన్సీ నోట్లపై ట్రంప్ సంతకం

దేశ కరెన్సీ నోట్లపై సంతకం చేయబోయే తొలి అధ్యక్షుడిగా నిలవనున్నారు. ఈ విషయాన్ని అమెరికా ఆర్థికశాఖ ప్రకటించింది. త్వరలో జరగనున్న దేశ 250వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 1861 నుంచి అమెరికా కరెన్సీ నోట్లపై ఆర్థిక మంత్రి సంతకం ఉండడం సంప్రదాయంగా వస్తోంది. ఈ 165 ఏళ్ల సంప్రదాయాన్ని ట్రంప్ ఇప్పుడు బ్రేక్ చేయబోతున్నారు. ఆర్థికమంత్రి స్కాట్ బెసెంట్‌తో పాటు ట్రంప్ సంతకం ఉన్న తొలి 100 డాలర్ల నోట్లను జూన్‌లో ముద్రించనున్నట్లు ఆర్థికశాఖ పేర్కొంది. స్వాతంత్ర్య వేడుకలకు గుర్తుగా ట్రంప్ ముఖచిత్రంతో స్మారక నాణెం రూపొందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అందులోభాగంగానే తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై బెసెంట్ మాట్లాడుతూ.. తమ దేశం సాధించిన చరిత్రాత్మక విజయాలను గుర్తుచేసుకోవడానికి ఇంతకంటే గొప్ప మార్గం మరొకటి ఉండదని అభిప్రాయపడ్డారు.

## ఏఐ సవాళ్లకు తెలంగాణ రైజింగ్ వ్యూహం



ఈకబురు, హైదరాబాద్: “కృత్రిమ మేధ(ఏఐ) మానవ చరిత్రలో గొప్ప ఆవిష్కరణ అయినప్పటికీ.. ఇది రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. సరైన నియంత్రణలు లేకపోతే.. దాని ప్రతికూల ప్రభావాలు పెరిగే అవకాశం ఉంది. కొత్త సాంకేతికతలపై ఉన్న భయాలు సహజమే అయినా.. ఏఐ విషయంలో పరిస్థితి భిన్నం. ప్రపంచానికి ఏఐ విసురుతున్న సవాళ్లకు సమాధానంగా ‘తెలంగాణ రైజింగ్’ వ్యూహాన్ని అమలు చేస్తున్నాం’’ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాలోని హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ ఆధ్వర్యంలో హార్వర్డ్ యూనివర్సిటీ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన తొలి ఏఐ సింపోజియంలో తెలంగాణ తరపున ఆయన వర్చువల్‌గా పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ఈ సింపోజియంలో తొలి భారతీయ వక్తగా పాల్గొనడం తనకు లభించిన గౌరవంగా భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. “హైదరాబాద్‌లో అద్భుతమైన నైపుణ్యమున్న మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయి. అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా.. ఏఐ అభివృద్ధికి ప్రపంచ కేంద్రంగా భారత్ ఫ్యూచర్ సిటీ పేరుతో కొత్త నగర నిర్మాణం చేపడుతున్నాం. ఈ ప్రణాళికలో భాగంగా ప్రత్యేకంగా ఏఐ సిటీ ఏర్పాటు చేసి, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు కేంద్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

ఉద్యోగాలపై ప్రభావం.. మారుతున్న పనితీరు

ప్రపంచవ్యాప్తంగా ఏఐపై విస్తృత చర్చ జరుగుతోంది. చాట్ జీపీటీ ప్రారంభం తర్వాత జెమినై, గ్రోక్, డీప్‌సీక్, పర్‌ప్లెక్సిటీ వంటి అనేక లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్‌ఎల్‌ఎంలు) మన రోజువారీ జీవితంలో భాగమయ్యాయి. ఏఐ వైద్యులు, న్యాయవాదులు, ఆర్కిటెక్టులు, రచయితలు, విధాన రూపకర్తల పాత్రను పూర్తిగా తొలగించకపోయినా.. పని స్వరూపాన్ని మార్చుతుంది. ప్రత్యేకంగా ఎంట్రీ లెవల్ ఉద్యోగాలు తగ్గే అవకాశముంది. సంస్థలు తక్కువ మంది సిబ్బందితో ఎక్కువ ఉత్పత్తి సాధించే పరిస్థితి వస్తుంది. ఏఐ ప్రభావాన్ని సమతౌల్యం చేయడానికి రాష్ట్రంలో పర్యాటకం, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాలు, మౌలిక సదుపాయాల రంగాల్లో భారీగా పెట్టుబడులు పెంచుతున్నాం. బ్లూ కాలర్ ఉద్యోగాల సృష్టికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నాం. చైనా ప్లస్ వన్ వ్యూహంలో భాగంగా తయారీ రంగాన్ని అభివృద్ధి చేయాలని, గ్రీన్ ఎనర్జీ ఆధారంగా పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం దృష్ట్యా భారీ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి చర్యలు చేపడుతున్నాం. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసి.. రీస్కిల్లింగ్ కార్యక్రమాలు అమలు చేయాలని భావిస్తున్నాం. కాలుష్య నియంత్రణలో కార్బన్ క్రెడిట్స్ మాదిరిగా.. ఉద్యోగాల నష్టానికి పరిహారం చెల్లించే విధంగా ఏఐ కంపెనీలు ‘పీపుల్ క్రెడిట్స్’ విధానం అమలు చేయాలి. భారీ విలువ కలిగిన సంస్థలు సమాజానికి బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది’’ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఏఐ, గ్రీన్ ఎనర్జీ, మౌలిక సదుపాయాలు, పర్యావరణ స్థిరత్వం రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులను ఆహ్వానించారు. ఏఐను సమాజానికి ఉపయోగకరంగా, న్యాయంగా, బాధ్యతాయుతంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సింపోజియం ఏఐ అమలులో ప్రపంచానికి నూతన మార్గదర్శకాలను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అయోధ్యలో వైభవంగా రామనవమి వేడుకలు



. ఈ అద్భుత ఘట్టాన్ని ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొని వీక్షించారు. ఈ విషయాన్ని ఆయన ‘ఎక్స్’ వేదికగా పంచుకున్నారు. కాగా రామనవమి వేడుకల్ని దేశవ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌లు దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముని మహోన్నత జీవిత ప్రయాణం మనకు సత్యం, న్యాయం, సద్గుణాల మార్గాన్ని అనుసరించి విలువైన జీవితాన్ని గడపడానికి మార్గనిర్దేశం చేస్తుందని ముర్ము పేర్కొన్నారు.

అయోధ్య రామ మందిరంలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. మధ్యాహ్నం 12 గంటలకు బాలరాముడి నుదుటిపై సూర్య తిలకం ప్రసరించిన అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రధాని మోదీ వర్చువల్‌గా తిలకించారు.

## ధరల మంటకు ఉపశమనం



ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ గురువారం అర్ధరాత్రి నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజా నిర్ణయంతో లీటర్ పెట్రోల్‌పై విధిస్తున్న ఎక్సైజ్ సుంకం రూ.21.90 నుంచి రూ.11.90కి తగ్గింది. డీజిల్‌పై ఈ సుంకం లీటర్‌కు రూ.17.80 నుంచి రూ.7.80కి దిగి వచ్చింది. దేశవ్యాప్తంగా ఈ రెండు ఇంధనాల విక్రయాలు ఏడాదికి 17,500 కోట్ల లీటర్ల మేర జరుగుతాయని, ఎక్సైజ్ సుంకం తగ్గింపు వల్ల కేంద్రానికి రూ.1.75లక్షల కోట్ల మేర ఆదాయం తగ్గిపోతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ దాడులు ప్రారంభమైనప్పటి నుంచి అంతర్జాతీయ చమురు ధరలు దాదాపు 50 శాతం పెరిగాయి. అయినప్పటికీ, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ రిటైల్ ధరలను పెంచకుండా స్థిరంగా ఉంచాయి. దీనివల్ల ఆయా సంస్థలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎక్సైజ్ సుంకాన్ని కేంద్రం తగ్గించింది. ఈ నిర్ణయంతో రిటైల్ మార్కెట్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గే అవకాశం లేకపోయినా ఇంధన ధరల భారాన్ని చమురు కంపెనీలు ప్రజల పైకి బదిలీ చేయకుండా ఉపకరించనుంది.

ఇంధన లభ్యత పెంపునకు చర్యలు

అంతర్జాతీయంగా ఒడిదుడుకుల నేపథ్యంలో దేశంలో ఇంధన లభ్యతను పెంచేందుకు డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ (ఏటీఎఫ్) ఎగుమతులపై విండ్‌ఫాల్ ట్యాక్స్(ఆకస్మిక లాభాలపై విధించే పన్ను)ను కేంద్రం విధించింది. ఎగుమతి చేసే డీజిల్‌పై లీటర్‌కు రూ.21.5, విమానాల ఇంధనంగా వినియోగించే ఏటీఎఫ్‌పై లీటర్‌కు రూ.29.5 పన్నును నిర్ణయించింది.

# గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్



గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేస్తున్న రవీందర్ యాదవ్

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహాష్టమి వేడుకల్లో గవర్నర్ తో కలిసి రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. దివ్యశక్తి ఆరాధనకు ప్రతీకగా మహాష్టమి నిలుస్తుందని, అమ్మవారి శక్తి స్వరూపమైన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, మనలోని అజ్ఞానం, అహంకారం, దుర్గుణాలను తొలగించుకోవాలని స్పష్టం చేశారు.

# టెలికాం నగర్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి టెలికాం నగర్ కాలనీలో సత్య సాయి సేవా సమితి గచ్చిబౌలి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం తెలంగాణ పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం చల్లని మజ్జిగను కాలనీ వాసులకు, బాటసారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో సమాజ హితం కోసం వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. నగరంలో రోజు రోజుకూ ఎండలు పెరిగిపోతున్నాయని ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, సత్య సాయి సేవా సమితి సభ్యులు డాక్టర్ బి.సి రామన్న, రాహుల్ సాగర్, బి.వి.కె రావు, కృష్ణ రావు, రామ రావు, సుబ్బారావు , ప్రదీప్, శశి కిరణ్, కృష్ణ కుమార్, దయ సాగర్, దీప్తి, అరుణ, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

# గోపన్ పల్లి శ్రీరామ నవమి ఉత్సవాల్లో పాల్గొన్న పల్లపు సురేందర్


ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి పల్లపు సురేందర్

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి తండా, ఎన్టీఆర్ నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీరామ నవమి ఉత్సవాల్లో నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లపు సురేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం గోపనపల్లి తండా, ఎన్టీఆర్ నగర్ లలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి హాజరైన పల్లపు సురేందర్ స్వామి వారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లపు సురేందర్ మాట్లాడుతూ కరుణాకటాక్షాలతో నల్లగండ్ల డివిజన్ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. శ్రీరాముడు నడిచిన ధర్మ మార్గం నేటి యువతకు ఆదర్శమని అన్నారు. ధర్మం, న్యాయం, సత్యానికి ప్రతీక అయిన శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజు నాయక్, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లోకానికి ఆదర్శంగా నిలిచిన జగదభిరాముడు శ్రీరామచంద్రుడు : సాయిబాబా

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా


శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా


భక్తులకు అన్న సమారాధన నిర్వహిస్తున్న సాయిబాబా తదితరులు

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో శ్రీరామనవమి వేడుకలను శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఖాజాగూడ, మక్తా మహబూబ్ పేట్, గోపన్ పల్లి ఎన్టీఆర్ నగర్, నేతాజీ నగర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామచంద్రులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా కొమిరిశెట్టి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు అన్న సమారాధన చేశారు. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ శ్రీ రామచంద్ర ప్రభువు జీవితం అనుచరనీయమని, రాజ్యపాలన, తల్లిదండ్రులపై ప్రేమ, సోదర వాత్సల్యం ఆయన జీవితంలో కనిపిస్తాయని అన్నారు. ధర్మ పాలనతో లోకానికి ఆదర్శంగా నిలిచి జగదభిరాముడుగా వెలుగొందాడని అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తన అదృష్టమని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని రామచంద్ర ప్రభువుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,



స్థానికులతో కలిసి శ్రీరామనవమి వేడుకల్లో సాయిబాబా

కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, వేడుకల నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీరాముడు చూపించిన ధర్మ మార్గంలో నడవాలి ..కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

## గచ్చిబౌలి డివిజన్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు
## సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దంపతులు


శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో గంగాధర్ రెడ్డి దంపతులు


శ్రీరామ నవమి వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తున్న గంగాధర్ రెడ్డి

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
శ్రీరామచంద్ర ప్రభువు చూపించిన ధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, శ్రీరాముడి జీవితం ఆచరణీయమని గచ్చిబౌలి డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని గచ్చిబౌలి పరిధిలోని నల్లగండ్లలో గల అపర్ణ కమ్యూనిటీ, నవోదయ కాలని, మంజీర డైమండ్ హిట్స్, గోపనపల్లి తండా, గోపనపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి ప్రజలందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఆవిర్భవించిన అవతారమే శ్రీరామ అవతారం అని అన్నారు. శ్రీరాముడి దయతో ప్రజలంతా సుఖ, సంతోషాలతో జీవించాలన్నారు. శ్రీరామనవమి ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖ శాంతులు నింపాలని ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీరామచంద్ర ప్రభు జీవితం అనుసరణీయం ..రాగం హరిశంకర్ యాదవ్

## శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న హరిశంకర్ యాదవ్, జంగయ్య యాదవ్

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
ధర్మ మార్గంలో నడిచి లోకాభిరాముడిగా నిలిచిన శ్రీరామచంద్ర ప్రభు జీవితం అనుసరణీయమని బీఆర్ఎస్ పార్టీ నల్లగండ్ల డివిజన్ నాయకుడు రాగం హరిశంకర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి గ్రామంలో గల శ్రీ సంజీవిని ఆంజనేయ సహిత వైకుంఠ శ్రీ సీతారామ నారాయణ స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాగం హరిశంకర్ యాదవ్ తో పాటు మాజీ వార్డు సభ్యులు రాగం జంగయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో


శ్రీరామనవమి ఉత్సవాలు పాల్గొన్న హరిశంకర్ యాదవ్, జంగయ్య యాదవ్


P2) భక్తులకు అన్న సమారాధన నిర్వహిస్తున్న రాగం జంగయ్య యాదవ్

పాల్గొనడం తమ అదృష్టమన్నారు. శ్రీ సీతారామ నారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్, దేవాలయ ధర్మకర్తలు మహాగౌళి ప్రకాష్, రాగం రంగస్వామి యాదవ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో స్థానిక కాలనీల ప్రజలు, భక్తులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల్ని పట్టించుకోకుంటే.. ఉద్యోగి జీతంలో 15%కోత

ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు పొందుతున్న ఉద్యోగులతో పాటు రాష్ట్రంలో ప్రైవేటుసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు.. తల్లిదండ్రులను పట్టించుకోకుంటే తమ వేతనంలో నెలకు 15 శాతం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. జిల్లాల్లో ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారుల(జిల్లా కలెక్టరు)కు కారణాలు వివరిస్తూ దరఖాస్తు చేసుకుంటే ఆ అధికారి పరిశీలించి దరఖాస్తును పరిష్కరిస్తారు. తరువాత ఉద్యోగి వేతనం నుంచి 15 శాతం లేదా రూ.10 వేలు.. ఈ రెండింటిలో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని తల్లిదండ్రులకు భృతిగా అధికారి నిర్ణయిస్తారు.

నైతిక బాధ్యత పెంపొందించేందుకే..

ఆధునిక సమాజంలో భర్త, భార్య పిల్లలతో కూడిన చిన్న కుటుంబాలు కావడం, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బలహీనమవ్వడంతో పిల్లలు తల్లిదండ్రులను పట్టించుకోవడంలేదు. పట్టణాలు, నగరాలకు వలస వెళ్లడంతో గ్రామాల్లో వారంతా నిర్లక్ష్యానికి గురవుతున్నారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడకుంటే.. వారి వేతనం నుంచి కొంత మొత్తాన్ని తల్లిదండ్రుల ఖాతాల్లో జమచేసేలా చట్టం తెస్తామని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఈ బిల్లును కొత్తగా సచివాలయంలో ఉద్యోగాల్లో చేరిన గ్రూప్2 ఉద్యోగులతో రాయిస్తామని ప్రకటించారు. ఈ మేరకు బిల్లుకు తుదిరూపం తీసుకువచ్చారు.

నిరాదరణకు గురైన తల్లిదండ్రుల్లో తల్లి లేదా తండ్రి అవసరమైతే ఇద్దరూ జిల్లా స్థాయిలో ప్రభుత్వం నియమించిన అధికారి ముందు దరఖాస్తు చేయాలి. సంబంధిత అధికారి.. ఉద్యోగి, తల్లిదండ్రులకు అవకాశమిచ్చి విచారణ చేసి, దరఖాస్తు అందిన 60 రోజుల్లోగా పరిష్కరించాలి. తరువాత ఉద్యోగి జీతం నుంచి నిర్దేశించిన మొత్తాన్ని మినహాయించి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేందుకు ఆదేశాలివ్వాలి. ఒకవేళ అధికారి ఆదేశాలపై సంతృప్తి చెందకున్నా.. గడువులోగా పరిష్కారం కాకున్నా.. రాష్ట్రస్థాయిలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ప్రధాన కమిషనర్‌గా వ్యవహరించే వయోవృద్ధుల కమిషన్‌లో అప్పీలు చేయవచ్చు. ఇందుకు 45 రోజుల గడువు ఉంటుంది. అప్పీలు అందిన 60 రోజుల్లోగా దరఖాస్తును కమిషన్ పరిష్కరించాలని నిబంధన చేర్చింది. తల్లిదండ్రుల్లో ఒకరు చనిపోతే.. ఆ భృతిని మరొకరికి ఇవ్వాలి. ఇద్దరూ చనిపోతే సంబంధిత ఆధారాలతో ఉద్యోగి ప్రత్యేక అధికారి ముందు దరఖాస్తు చేయాలి. దాన్ని పరిశీలించి 30 రోజుల్లోగా తల్లిదండ్రులకు వేతనం జమ చేస్తూ ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తారు.

## ఔటర్ లోపలే సిటీ బస్సులు!

ఈకబురు, హైదరాబాద్: ఆర్టీసీ సిటీ సర్వీసుల సంఖ్య తగ్గబోతోంది. ప్రస్తుతం హైదరాబాద్ నగరం నుంచి 30 కి.మీ. నుంచి 50 కి.మీ. దూరంలో ఉన్న ప్రాంతాలకు తిరుగుతున్న సిటీ బస్సులను జిల్లా డిపోలకు తరలించాలని ఆర్టీసీ భావిస్తోంది. దీంతో ఆ బస్సులతోపాటు, తదనుగుణ సంఖ్యలో సిబ్బంది కూడా జిల్లాలకు తరలాల్సి ఉంది. సమీప భవిష్యత్‌లో ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే ఔటర్ రింగురోడ్డు లోపల తిరగనున్న విషయం తెలిసిందే.

మరో ఆరు నెలల్లో ఎలక్ట్రిక్ బస్సుల రాక మొదలు కానుంది. అక్కడి నుంచి ఏడాది కాలంలో దాదాపు 2,300 బస్సులు సమకూరుతాయి. అప్పుడు ఇక్కడి డీజిల్ బస్సులను ఔటర్ ఆవలివైపు మాత్రమే తిప్పాల్సి ఉంటుంది. ఎలక్ట్రిక్ బస్సులన్నీ అద్దె ప్రాతిపదికన ప్రైవేట్ సంస్థలు నిర్వహించనున్నందున, వాటిల్లో కండక్టర్లు మినహా మిగతా సిబ్బంది అవసరం ఉండదు.

అప్పుడు డిపోల్లోని ఆయా కేటగిరీ సిబ్బంది అంతా జిల్లా డిపోలకు వెళ్లాల్సిందే. దీంతో ఇప్పటి నుంచే ఆ ప్రక్రియకు ఆర్టీసీ సిద్ధమవుతున్నట్టు కనిపిస్తోంది. ఈ క్రమంలో కేవలం నగరం, నగర శివారు ప్రాంతాలకు తిరిగే బస్సులను మాత్రమే సిటీ డిపోల్లో ఉంచి, కాస్త దూర ప్రాంతాలకు వెళ్లే బస్సులను జిల్లాలకు తరలించే కసరత్తు మొదలుపెట్టింది.

వ్యయ నియంత్రణ కోసం...

గ్రేటర్ నగరం–జిల్లాలు... ఈ రెండు ప్రాంతాల్లో సిబ్బంది వేతనాల్లో తేడా ఉంటుంది. నగరంలో పనిచేసే వారి ఇంటి అద్దె భత్యం (హెచ్‌ఆర్‌ఏ) ఎక్కువగా ఉంటుంది. నగరాల్లో ఖర్చులు ఎక్కువగా ఉంటాయి కాబట్టి ప్రత్యేక నగర పరిహార భత్యం (సీసీఏ) ఉంటుంది. అంతమేర జీతాల పద్దు పెరిగి ఆర్టీసీ ఖజానాపై భారం మోపుతోంది.

నగరంలో కి.మీ.కు వేతన భారం రూ.85 ఉంటుండగా, జిల్లాల్లో ఆ మొత్తం రూ.65గా ఉంటుందని గుర్తించారు.

ఇక అదనపు గంటలు పనిచేసినందుకు స్పెషల్ ఆఫ్ తీసుకునే వెసులుబాటు ఉంటుంది. 8 గంటల డ్యూటీ బదులు 12 గంటల నుంచి 15 గంటలపాటు పనిచేయటం ద్వారా ఈ డబుల్ మస్టర్ నమోదవుతుంది. అంటే రెండు రోజులపాటు పనిచేసినట్టుగా భావించి మరుసటి రోజు పూర్తి సెలవు ఇస్తారు. ప్రత్యే క చెల్లింపు ఉంటుంది. ఈ స్పెషల్ ఆఫ్ పొందాలంటే నగరంలో 300–330కి.మీ. మేర అదనంగా బస్సు తిరిగితే చాలు.

జిల్లాల్లో అయితే 500 కి.మీ. అదనంగా బస్సుతో పాటు వెళ్లాల్సి ఉంటుంది. ఉత్పాదకతపై కూడా ప్రభావం ఉంటుంది. ఇలా అదనపు భారాన్ని తగ్గించుకునే క్రమంలో ఇటీవల ఆర్టీసీ అధికారులు మేధోమథనం నిర్వహించి, నగరం నుంచి దూర ప్రాంతాలకు తిరుగుతున్న సర్వీసులను జిల్లాలకు పంపాలన్న ఆలోచనకొచ్చారు.

నగరంలో దాదాపు 400 వరకు బస్సులు ఉన్నట్టు ప్రాథమికంగా గుర్తించారు. అవి నగరం నుంచి 50 కి.మీ. దూరం వరకు తిరుగుతున్నాయి. ఇప్పుడు వాటిని, వాటితోపాటు నిర్ధారిత సంఖ్యలో సిబ్బందిని జిల్లాలకు పంపితే అంతమేర హెచ్‌ఆర్‌ఏ, సీసీఏ భారం తగ్గుతుందన్న అంచనాకొచ్ చంది.

ఎలక్ట్రిక్ బస్సులు వస్తే ఈ సిబ్బంది జిల్లాలకు వెళ్లాల్సిన వారే అయినందున (కండక్టర్లు మినహా) కాస్త ముందుగా పంపనుంది. త్వరలో దీనికి సంబంధించిన కసరత్తు పూర్తి చేసి ఆ బస్సు ల బదిలీ ప్రక్రియ ప్రారంభం కానుంది. సిబ్బంది కోరుకున్న జిల్లాలకు పంపే విషయాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు.

# ఇరాన్ అణుకేంద్రాలపై దాడులు



ఉద్యోగులంతా ఆయా పరిశ్రమలు, కంపెనీలను వెంటనే విడిచి వెళ్లిపోవాలని అది హెచ్చరికలు జారీచేసింది. మరోవైపు, అమెరికాఇరాన్ మధ్య శాంతి చర్చల విషయంలో సందిగ్ధత కొనసాగుతోంది. సంప్రదింపులు బాగానే సాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధిని ఇరాన్ పూర్తిగా తెరిచేందుకు తాను ఇచ్చిన గడువును ఏప్రిల్ 6 వరకూ పొడిగిస్తున్నట్లు కూడా తెలిపారు. టెహ్రాన్ మాత్రం చర్చల ఊసెత్తడం లేదు. ఇక ఇరాన్‌లో భూతల దాడులకు సిద్ధమవుతోందన్న విశ్లేషణలకు బలాన్నిచ్చేలా.. పశ్చిమాసియాకు మరో 10 వేలమంది పదాతిదళ సైనికులను పంపేందుకు అమెరికా ప్రణాళికలు రచించిందంటూ 'వాల్‌స్ట్రీట్ జర్నల్' ఓ కథనాన్ని వెలువరించడం ఆందోళనను మరింత పెంచుతోంది. దాదాపు 2,500 మంది మెరైన్లతో అమెరికా నౌకల బృందం కూడా పశ్చిమాసియాకు చేరుకుంటున్నట్లు తెలుస్తోంది.

భారజల రియాక్టర్, ఎల్లోకేక్ కేంద్రం లక్ష్యంగా..

ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ శుక్రవారం కూడా దాడులకు దిగింది. దీంతో ఇజ్రాయెల్‌వ్యాప్తంగా సైరన్ల మోత వినిపించింది. తమ దేశంలో పౌర ఆవాసాలపై క్షిపణి దాడులను ఆపాలని టెహ్రాన్‌ను తాను, తమ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ చెప్పారు. మాట వినకపోతే ఇరాన్‌లో దాడులను మరింత విస్తరిస్తామని, దాడుల ఉద్ధృతినీ పెంచుతామని పేర్కొన్నారు. అనంతరం కొన్ని గంటలకే.. ఇరాన్‌లో రెండు అణుకేంద్రాలపై దాడులు జరిగాయి. సెంట్రల్ ఇరాన్‌లోని యాజ్ద్ నగరంలో అర్దాకన్ ఎల్లోకేక్ ఉత్పత్తి కేంద్రంపై వైమానిక దాడి చోటుచేసుకుంది. పౌడర్ రూపంలో ఉన్న గాఢ యురేనియంను ఎల్లోకేక్ అంటారు. యురేనియం శుద్ధి ప్రక్రియలో దీని తయారీ ఒక భాగం. ముడి యురేనియం నుంచి మాలిన్యాలను తొలగిస్తే ఎల్లోకేక్ ఏర్పడుతుంది. ఇరాన్‌కు చెందిన అరాక్ భారజల రియాక్టర్‌పైనా బాంబులతో దాడి జరిగింది. ఈ రెండు అణుకేంద్రాలపై దాడులను ఇరాన్ ధ్రువీకరించింది. అయితే ప్రాణనష్టమేమీ జరగలేదని, రేడియేషన్ వ్యాప్తి ముప్పు కూడా లేదని స్పష్టం చేసింది. దీంతో పెను ముప్పు తప్పినట్లయింది. నిరుడు జూన్‌లోనూ అరాక్ సముదాయంపై ఇజ్రాయెల్ దాడి చేసింది.

ఇరాన్ అణుకేంద్రాలపై దాడులు జరిగాక.. పశ్చిమాసియావ్యాప్తంగా అమెరికా, ఇజ్రాయెల్ అనుబంధ పరిశ్రమలు, కంపెనీల ఉద్యోగులు తమ పనిప్రదేశాలను వీడాలని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) హెచ్చరిక జారీచేసింది. పనిప్రదేశాలకు కనీసం కిలోమీటరు వ్యాసార్థంలోపు ఎవరూ ఉండొద్దని పేర్కొంది.

ఇరాన్ అభ్యర్థనతో గడువు పెంపు: ట్రంప్

హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవడం కోసం ఇరాన్‌కు తాను ఇచ్చిన గడువును ఏప్రిల్ 6 వరకు పొడిగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అప్పటిదాకా ఇరాన్ ఇంధన కేంద్రాలపై దాడులు చేయబోమన్నారు. వాస్తవానికి 48 గంటల్లో హర్మూజ్‌ను తెరవాలని, లేకపోతే ఇరాన్ విద్యుత్కేంద్రాలు, ఇంధన మౌలిక వసతులపై భీకర దాడులు చేస్తామని ట్రంప్ ఇటీవల అల్టిమేటం జారీచేశారు. తర్వాత ఆ గడువును ఐదు రోజులకు పెంచారు. దాన్ని వచ్చే నెల 6 వరకు పొడిగిస్తున్నట్లు గురువారం 'ట్రూత్ సోషల్'లో తెలిపారు. యుద్ధం నిలిపివేతపై చర్చలు ఆశాజనకంగా ఉండటంతో ఇరాన్ అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. టెహ్రాన్ మరో 7 రోజుల గడువే అడిగిందని, తానే ఉదారతతో 10 రోజులిచ్చానని చెప్పారు. హోర్మూజ్ గుండా 8 చమురునౌకలు వెళ్లేందుకు ఇరాన్ అనుమతించిందని ట్రంప్ తెలిపారు. వాషింగ్టన్‌కు టెహ్రాన్ ఇచ్చిన కానుకగా దాన్ని అభివర్ణించారు.

అమెరికాఇరాన్ నేతల మధ్య ముఖాముఖి చర్చల ఏర్పాటుకు తాము ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నామని ఈజిప్టు తెలిపింది. ఇందులో భాగంగా తుర్కియే, పాకిస్థాన్ విదేశాంగమంత్రులతోనూ తాను గురువారం మాట్లాడినట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి బదర్ అబ్దెలట్టీ తెలిపారు. తుర్కియే, పాక్‌లతో కలిసి తాము చేస్తున్న కృషి ఫలించి.. యుద్ధం ఆగిపోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

ఆగని దాడులు

అణుకేంద్రాలపై దాడులకు ముందు.. టెహ్రాన్‌లో బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆయుధాల ఉత్పత్తికి ఇరాన్ ఉపయోగించే కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడి చేసింది. పశ్చిమ ఇరాన్‌లో క్షిపణి లాంచర్లు, నిల్వ కేంద్రాలను కూడా లక్ష్యంగా చేసుకుంది. లెబనాన్ రాజధాని బీరుట్‌పై టెల్ అవీవ్ బలగాలు జరిపిన దాడిలో ఇద్దరు మృత్యువాతపడ్డారు.

ఇజ్రాయెల్‌పై, గల్ఫ్‌లోని తమ పొరుగుదేశాలపై క్షిపణులతో, డ్రోన్లతో టెహ్రాన్ శుక్రవారమూ దాడులు చేసింది. బహ్రెయిన్, ఖతార్, యూఏఈల్లో పలుమార్లు సైరన్లు మోగాయి.

దాడుల్లో తమ షువైఖ్ పోర్టు, ముబారక్ అల్ కబీర్ ఓడరేవు దెబ్బతిన్నట్లు కువైట్ తెలిపింది. ముబారక్ అల్ కబీర్ ఓడరేవును చైనా 'బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్'లో భాగంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుత యుద్ధంలో గల్ఫ్‌లో చైనా అనుబంధ ప్రాజెక్టుపై దాడి జరగడం ఇదే తొలిసారి.

తమ రాజధాని రియాధ్‌పైకి దూసుకొచ్చిన క్షిపణులను కూల్చివేసినట్లు సౌదీఅరేబియా రక్షణశాఖ వెల్లడించింది.

10 లక్షల మందిని సిద్ధం చేసిన ఇరాన్!

అమెరికా తమపై భూతల దాడులకు దిగితే సమర్థంగా ఎదుర్కొనేందుకు దాదాపు 10 లక్షల మందిని ఇరాన్ సిద్ధం చేసినట్లు ఆ దేశ మీడియాలో వార్తలొచ్చాయి. అమెరికా సైనికులు ఇరాన్ నేలపై అడుగుపెడితే నరకం చూపించేందుకు తమ యోధులు సంసిద్ధంగా ఉన్నారని వాటిలో పేర్కొన్నారు.

యుద్ధం తొలిరోజు మినాబ్‌లోని ఓ పాఠశాలపై పక్కా ప్రణాళిక ప్రకారమే అమెరికా దాడి చేసిందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ ఆరోపించారు. ఐక్యరాజ్య సమితి మానవహక్కుల మండలికి ఈ మేరకు తన ప్రసంగ వీడియో పంపారు. పాఠశాలపై దాడిలో 160 మందికిపైగా చిన్నారులు, 14 మంది టీచర్లు ప్రాణాలు కోల్పోయారని అందులో ఆవేదన వ్యక్తంచేశారు.

భారతీయులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. ఇరాన్ క్షిపణి ప్రయోగం

తమపై ఇజ్రాయెల్అమెరికా దాడులను ఖండించినందుకు భారత్‌కు ఇరాన్ వినూత్నంగా కృతజ్ఞతలు చెప్పింది. ఓ క్షిపణిపై 'భారత ప్రజలకు కృతజ్ఞతలు' అనే సందేశాన్ని రాసి ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించింది. స్పెయిన్, జర్మనీ వంటి దేశాలకూ టెహ్రాన్ ఇదే తరహాలో కృతజ్ఞతలు చెప్పింది. సంబంధిత దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

**ఇజ్రాయెల్‌కు సైనికుల కొరత!**

సైనికుల కొరతతో ఇజ్రాయెల్ ప్రస్తుతం ఇబ్బందిపడుతున్నట్లు తెలుస్తోంది. తమ అవసరాల కంటే 12 వేలమంది సైనికులు తక్కువగా ఉన్నట్లు ఆ దేశ మిలిటరీ అధికారులు ప్రభుత్వానికి నివేదించినట్లు మీడియాలో తాజాగా కథనాలు వెలువడ్డాయి.

# మరో ఐదు ఎస్400లు!

**ఈ-కబురు,ఢిల్లీ: భారత సైనిక దళాల బలాన్ని మరింత పెంచుతూ రక్షణశాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. రష్యా నుంచి ఐదు ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను సమకూర్చుకోవడానికి పచ్చజెండా ఊపింది. 60 మధ్యశ్రేణి రవాణా విమానాల కొనుగోలుకూ సమ్మతించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన శుక్రవారం ఇక్కడ సమావేశమైన రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) రూ.2.38 లక్షల కోట్ల వ్యయంతో పలు ఆయుధ వ్యవస్థల సమీకరణకు ఆమోదం తెలిపింది.**



వాయుసేనకు సంబంధించి ఎస్400 దీర్ఘశ్రేణి గగనతల రక్షణ వ్యవస్థలతో పాటు రిమోట్లీ పైలెట్డ్ స్ట్రైక్ ఎయిర్‌క్రాఫ్ట్ కొనుగోళ్లు, సుఖోయ్30 ఏరో ఇంజిన్ల ఓవర్‌హాల్ వంటి ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. సోవియట్ కాలం నాటి ఏఎన్32, ఐఎల్ 76 ఎయిర్‌క్రాఫ్ట్‌ల స్థానంలో మధ్యశ్రేణి రవాణా విమానాలను ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. లాక్‌హీడ్ మార్టిన్‌కు చెందిన సి130జె, ఎంబ్రెయర్ కేసీ390, ఎయిర్‌బస్ ఎ400ఎం విమానాలు దీని కోసం పోటీపడుతున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్‌పై భారత్ పైచేయి సాధించడంలో ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థలు కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే.

భారత సైన్యం కోసం ధనుష్ శతఘ్నుల కొనుగోలుకూ డీఏసీ సమ్మతి తెలిపింది. ఎయిర్ డిఫెన్స్ ట్రాక్డ్ వ్యవస్థ, ట్యాంకులపై ఉండే పటిష్ఠ కవచాల్లోకి చొచ్చుకెళ్లగల మందుగుండు, రన్‌వే ఇండిపెండెంట్ ఏరియల్ సర్వైలెన్స్ సిస్టమ్ కొనుగోలుకు పచ్చజెండా ఊపింది.

తీర రక్షణ దళం కోసం హెవీ డ్యూటీ ఎయిర్ కూషన్ వెహికల్స్ సమీకరణకు ఆమోదం లభించింది. తీర ప్రాంతాల్లో గస్తీ, సహాయ చర్యలకు ఇవి ఉపయోగపడతాయి.

202526లో రూ.6.73 లక్షల కోట్ల విలువైన ఆయుధ కొనుగోళ్లకు డీఏసీ ఆమోదం తెలిపింది. రూ.2.28 లక్షల కోట్ల విలువైన సాధనసంపత్తి కొనుగోలుకు సంబంధించిన కాంట్రాక్టులపై సంతకాలు జరిగాయి. ఒక ఆర్థిక సంవత్సరంలో ఈస్థాయిలో సమీకరణలకు ఆమోదం తెలపడం, కాంట్రాక్టులపై సంతకాలు జరగడం ఇదే మొదటిసారి.

## నేపాల్ 47వ ప్రధానిగా బాలెన్ ప్రమాణం

కాఠ్‌మాండూ: రాప్ నుంచి నవతరం నాయకుడిగా ఎదిగిన బాలేంద్ర షా 'బాలెన్' (35) శుక్రవారం నేపాల్ ప్రధానిగా ప్రమాణం చేశారు. శీతల్ నివాస్‌లోని అధ్యక్ష కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాలెన్‌తో దేశ అధ్యక్షుడు రామ్ చంద్రపౌడెల్ ప్రమాణం చేయించారు. గతంలో కాఠ్‌మాండూ నగర మేయర్‌గా పనిచేసిన బాలెన్... ప్రజాస్వామ్యబద్ధంగా అతి పిన్న వయసులో దేశ ప్రధానిగా ఎన్నికై రికార్డు సృష్టించారు. ఆయన ప్రమాణ స్వీకారోత్సవంలో అరుదైన హిందూ, బౌద్ధ సంప్రదాయాల సమ్మేళనం కనిపించింది. ఏడుగురు బ్రాహ్మణులు శంఖనాదం చేయగా మరో 108 మంది ''స్వస్తి బచన్''గా నేపాలీలు పిలుచుకునే వేద మంత్రాలు పఠించారు. అలాగే 107 మంది బౌద్ధ లామాలు తమ ఆచారం ప్రకారం ''మంగల్ బచన్'' పారాయణం చేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన బాలెన్‌కు భారత ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ప్రధాని బాధ్యతలతో పాటు దేశ రక్షణ, పరిశ్రమ, వాణిజ్యం, సరఫరా మంత్రిత్వ శాఖలను బాలెన్ నిర్వహించనున్నారు. విదేశాంగమంత్రిగా శిశిర్ ఖనాల్ ప్రమాణం చేశారు. కొత్తగా ఏర్పాటైన బాలేంద్ర షా మంత్రివర్గం తొలిరోజే సమావేశమై కీలక నిర్ణయం తీసుకుంది. గత సెప్టెంబరు నెలలో జరిగిన జెన్ జీ ఉద్యమంపై దర్యాప్తు జరిపిన ఉన్నతస్థాయి కమిషన్ సిఫార్సులను తక్షణం అమలు చేయాలని నిర్ణయించింది.

## రైతుకు ప్రత్యామ్నాయ భూమి రాజ్యాంగ హక్కు

ఈకబురు, హైదరాబాద్: ప్రాజెక్టుల కింద భూమి కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయ భూమి కేటాయించడం రాజ్యాంగ హక్కు అని హైకోర్టు నొక్కి చెప్పింది. పరిహారం చెల్లించే విషయంలో సర్కార్ నిర్లక్ష్యాన్ని తప్పుబట్టింది. బాధితురాలైన ఓ వృద్ధ మహిళను పదేళ్లపాటు కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారుల వాదనలు స్వార్థపూరితంగా ఉన్నాయని, విశ్వసనీయత ఎంతమాత్రం లేదని స్పష్టం చేసింది. ఆస్తి హక్కు చట్టబద్ధమైందని, ఆర్టికల్ 300ఏ ప్రకారం రాజ్యాంగ హక్కని పేర్కొంది.

తప్పనిసరి పునరావాస ప్రయోజనం కోసం పిటిషనర్‌ను ఇరవై ఏళ్లు వేచి ఉండేలా చేయడం రాజ్యాంగ విరుద్ధమని.. ఇది సర్కార్ తన బాధ్యతను విస్మరించడమేనంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇన్నేళ్లు పిటిషనర్ పడిన మానసిక వేదన, బాధకు ఎవరు మూల్యం చెల్లిస్తారని ప్రశ్నించింది. ప్రత్యామ్నాయ భూమిని కేటాయించి, భౌతికంగా అందజేయకుంటే అది రైతు జీవనోపాధిని దెబ్బతీసినట్లేనని తేల్చి చెప్పింది. మహిళా రైతుకు రెండెకరాల భూమికి బదులుగా ప్రత్యామ్నాయ భూమిని కేటాయించాలని, డాక్యుమెంటేషన్ పూర్తి చేసి భూమిని భౌతికంగా అప్పగించాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇరవై ఏళ్లుగా భూమి కోల్పోవడం ద్వారా నష్టపోయిన వ్యవసాయ ఆదాయానికి పరిహారంగా రూ.10 లక్షలు, కోర్టు ఖర్చుల నిమిత్తం మరో రూ.25 వేలు చెల్లించాలని తీర్పునిచ్చింది.

ఇరవై ఏళ్ల క్రితం ఇల్లు, పొలం కోల్పోయి..

ప్రస్తుతం నిజామాబాద్‌లో నివసిస్తున్న దంతకళ చిన్నక్క.. శ్రీరాంసాగర్ నిర్మాణ సమయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మల్లాపూర్ మండలం కుస్తాపూర్ గ్రామంలోని తన ఇల్లు, పొలాన్ని కోల్పోయారు. 2006లో ప్రభుత్వం సమీప గ్రామంలో ప్రత్యామ్నాయ భూమి కేటాయించి పట్టా జారీ చేసినా భౌతికంగా స్వాదీనం చేయలేదు. భూమి కోసం చిన్నక్క అధికారుల చుట్టూ పదేళ్ల పాటు తిరిగినా ప్రయోజనం లేకపోవడంతో విధిలేక 2016లో హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ధర్మాసనం తాజాగా విచారణ చేపట్టింది.

ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా తప్పుబట్టారు. పునరావాస, పునఃస్థాపన పథకం కింద భూమి అప్పగింత ప్రయత్నాలు సాగుతున్నాయని, అంతర్గత కార్యాలయాల నుంచి సమాచార జాప్యం కారణంగా అప్పగింత ఆలస్యమవుతోందన్న జీపీ వాదనలను తిరస్కరించారు. అధికారుల ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం, నిరుపేద మహిళా రైతు ఏం చేయలేరన్న వైఖరిని పరిగణనలోకి తీసుకున్న తర్వాత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద తమ అసాధారణ అధికార పరిధిని వినియోగించుకోవడానికి ఇది సముచితమైన కేసు అని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.

సర్కారు తీరు దిగ్భ్రాంతికి గురి చేసింది: న్యాయమూర్తి

రైతుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించడం సహించరానిదని న్యాయమూర్తి తన తీర్పులో స్పష్టం చేశారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి తీవ్ర ఆక్షేపణీయమన్నారు. సర్కారు తీరు న్యాయస్థానాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని చెప్పారు. అధికారంతో పౌరులను వారి జీవనోపాధి నుంచి దూరం చేయలేరని చెప్పారు. ఉత్తర్వుల కాపీ అందిన నాటి నుంచి నాలుగు నెలల్లో ప్రత్యామ్నాయ సాగు భూమిని భౌతికంగా అందజేయాలని సూచించారు. హద్దులు నిర్ణయించి, పట్టాదారు పాస్‌బుక్, హక్కు పత్రాన్ని అందివ్వాలని ఆదేశించారు. ఏటా రెండెకరాలకు రూ.50 వేలు చొప్పున 20 ఏళ్లకు రూ.10 లక్షల నష్టపరిహారం 16 వారాల లోగా చెల్లించాలంటూ తీర్పునిచ్చారు.



# త్వరలోనే ప్రారంభం



మరొకసారి మరిచిపోలేని అనుభవాన్ని పంచే సంక్రాంతి సినిమాని అందిస్తామంటున్నారు దర్శకుడు అనిల్ రావిపూడి, ఆయన బృందం. కుటుంబ కథలకు పెట్టింది పేరైన ఆయన ఈ ఏడాది సంక్రాంతికి 'మన శంకరవరప్రసాద్‌గారు'తో ఘన విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. మరొకసారి సంక్రాంతిని లక్ష్యంగా చేసుకుని కొత్త సినిమాని పట్టాలెక్కిస్తున్నారు. అది మల్టీస్టారర్ చిత్రంగా, వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కథానాయకులుగా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ సహనిర్మాణంలో సురేష్ ప్రొడక్షన్స్ సమర్పిస్తోంది. వెంకటేశ్ అనిల్ రావిపూడి కలిసి చేస్తున్న ఐదో చిత్రమిది. కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటించిన 'పటాస్'తోనే అనిల్ రావిపూడి దర్శకుడిగా పరిచయం అయ్యారు. షైన్ స్క్రీన్స్, అనిల్ రావిపూడి కలిసి చేస్తున్న మూడో చిత్రమిది. ఇలా ఎప్పట్నుంచో అనుబంధం ఉన్న వ్యక్తులు కలిసి చేస్తున్న సినిమా ఇది. ''స్వచ్ఛమైన కథతో, మరొకసారి అన్ని వయసుల ప్రేక్షకుల్నీ అలరించే వినోదంతో అనిల్ రావిపూడి కొత్త ప్రాజెక్ట్ రూపొందుతుంది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. త్వరలోనే పూజా కార్యక్రమాలతో సినిమాని ప్రారంభిస్తాం.


ఆ తర్వాత సినిమా పేరుని ఇతర వివరాల్ని వెల్లడిస్తామ'ని సినీ వర్గాలు తెలిపాయి. ఇందులో వెంకటేశ్ సరసన కీర్తిసురేశ్, కల్యాణ్‌రామ్ సరసన కృతిశెట్టి నటించనున్నట్టు సమాచారం.

# హనుమాన్ జయంతికి రామ దర్శనం



సినీప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా చిత్రాల్లో 'రామాయణం' ఒకటి. శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. యశ్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్, డీఎన్ఈజీ భాగస్వామ్యంతో నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా నుంచి 'రామ' గ్లింప్స్‌ను బయటకు వదిలేందుకు చిత్ర బృందం సిద్ధమైంది. దీన్ని హనుమాన్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 2న విడుదల చేయనున్నట్లు శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం ప్రకటించారు. ఈమేరకు నిర్మాత నమిత్ మల్హోత్రా ఈ చిత్ర ప్రయాణానికి సంబంధించిన పలు అంశాల్ని తన పోస్ట్‌లో పంచుకున్నారు. ''ఇది మనందరికి చెందిన కథ. 'రామాయణం'ను దాని నిజమైన స్ఫూర్తి, పూర్తి స్థాయి ఘనతతో అత్యంత చిత్తశుద్ధితో తెరపైకి తీసుకురావడానికి మేము వేసే ప్రతి అడుగుకూ అపారమైన బాధ్యత, భక్తి శ్రద్ధలే మార్గదర్శకాలుగా నిలిచాయి. మేము మా నెక్ట్ గ్లింప్స్ 'రామ'ను ఏప్రిల్ 2న విడుదల చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం. గత కొన్ని సంవత్సరాలుగా మేము చేసిన కృషిని.. అభిమానులతో కలిసి ఓ ఘనమైన వేడుక ద్వారా ప్రపంచానికి ప్రదర్శించనున్నాం'' అని నమిత్ పేర్కొన్నారు. ఈ సినిమా రెండు భాగాలుగా ముస్తాబవుతుండగా.. తొలి భాగం ఈ ఏడాది దీపావళికి.. రెండోది 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

# రూ.1000కోట్ల మైలురాయి దాటిన 'ధురంధర్'




బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన 'ధురంధర్: ది రివెంజ్' రికార్డుల మోత మోగిస్తూ దూసుకుపోతుంది. తాజాగా ఈ సినిమా రూ.1000 కోట్ల మైలు రాయిని దాటింది. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో రూపొందిన ఈ సినిమా తొలి వారంలోనే ప్రపంచ వ్యాప్తంగా రూ.1,088 కోట్ల భారీ వసూళ్లను సాధించిందని జియో స్టూడియోస్ ఇన్‌స్టాలో వెల్లడించింది. జియో స్టూడియోస్, బీ62 స్టూడియోస్ పంచుకున్న గణాంకాల ప్రకారం ఈ చిత్రం థియేటర్లలో విడుదలైన మొదటి ఎనిమిది రోజుల్లో ఇండియాలో రూ.814కోట్లు, విదేశీ మార్కెట్ల నుంచి రూ.274 కోట్లు వసూలు చేసింది.

దీంతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం గ్రాస్ రూ.1,088 కోట్లకు చేరింది. ఇండియాలో విడుదలైన మొదటి ఎనిమిది రోజులు ఈ చిత్ర నికర వసూళ్లు రూ.690 కోట్లు. గతేడాది డిసెంబరులో విడుదలైన 'ధురంధర్' మొదటి భాగం ఆ ఏడాది బాక్సాఫీస్ వద్ద, ఒకే భాషలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగానూ నిలిచింది. ఈ సినిమాలో సారా అర్జున్, ఆర్.మాధవన్, సంజయ్ దత్ తదితరులు నటించారు. రెండో భాగం హిందీతోపాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలైందీ సినిమా.

# అర్హతతో సాధించుకున్న స్థానం మనది: సమంత

**చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి తనలోని భావాలను బహిరంగంగా వ్యక్తం చేశారు నటి సమంత. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఇండస్ట్రీలో మహిళల స్థితిగతులతో పాటు చిత్ర పరిశ్రమ**




"మహిళలు తమ చుట్టూ ఉండేవారి సౌకర్యం కోసం తమ అభిప్రాయాలను, షెడ్యూళ్లను, చివరికి ఆశయాల విషయంలో కూడా సర్దుకుంటున్నారు. అంతేకాదు అలా చేసిన వాటిని త్యాగంలా కూడా భావించడం లేదు. సారీ చెప్పాల్సిన పరిస్థితి ఎదురైతే పురుషుల కంటే స్త్రీలే పది రెట్లు ఎక్కువగా క్షమాపణలు చెబుతారని మీకు తెలుసా? ప్రతి చిన్న విషయానికీ సారీ చెప్పే అలవాటును ఇకనైనా ఆపాలి. మనం మన స్థానాన్ని అర్హతతోనే సాధించుకున్నాం. కాబట్టి ఎవరైనా ప్రశంసించినప్పుడు దాన్ని గర్వంగా స్వీకరించడానికి మీరు అర్హులు. అది మీరు కష్టపడి సంపాదించుకున్న గౌరవం. దాన్ని అనుభవించే హక్కు మీకు ఉంటుంది".

"చిత్రపరిశ్రమలో తమను తాము నిరూపించుకోవాలన్నా నటీమణులు ప్రతిదానికి రెట్టింపు కష్టపడాల్సి వస్తుంది. అంతేకాదు వారు నటించే చిత్రాల్ని ప్రత్యేకంగా ఓ విభాగంగా చూడటం ఆపి వాటిని కూడా అన్ని సినిమా కథల్లా అనుకునే రోజు రావాలి. తెరపై మహిళా పాత్రలు కేవలం హీరోకు సహాయపడేవిగా లేదా ఆయనలో ధైర్యాన్ని నింపేలా మాత్రమే కాకుండా స్వతంత్రంగా నిలబడేలా శక్తిమంతంగా ఉండాలని కోరుకుంటున్నా. నిజజీవితంలో ఉండే మహిళల్లాగే భిన్నమైన మనస్తత్వాలతో తీర్చిదిద్దాలి. షూటింగ్ సెట్స్‌లో మహిళల భద్రత గురించి కేవలం ఒకసారి మాట్లాడుకునే విషయంగా కాకుండా పరిశ్రమలో ఒక ప్రాథమిక అంశంగా పరిగణించాలి. ప్రతి నటి సెట్‌లో పూర్తి భద్రతా భావంతో చేసే పని వాతావరణాన్ని కల్పించాలి".

"కష్ట సమయాల్లో సృజనాత్మకత పూర్తిగా నశించిపోదు. అది కొంతకాలం నిద్రావస్థ స్థితిలో ఉండొచ్చు. కానీ, అది తిరిగి స్పృహలోకి వచ్చినప్పుడు మాత్రం మరింత భిన్నంగా, లోతుగా అన్వేషించే స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఇక్కడ అలాంటి పరిస్థితిని ఎదుర్కొన్న మహిళలతోపాటు.. 'నేను ఇది చేయలేను' అని అనుకుని.. తర్వాత కష్టమొచ్చినా, కన్నీళ్లు తుడుచుకుని అయినా సరే ఆ పని పూర్తి చేసిన ప్రతి ఒక్కరినీ నేను అభినందించాలని అనుకుంటున్నాను. ఇది చిన్న విషయం కాదు. ఇదే మన సర్వం" అని అన్నారు. త్వరలోనే 'మా ఇంటి బంగారం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది సమంత.

"సినిమా రంగంలో ఒక మహిళ నిలదొక్కుకోవాలంటే అపారమైన ధైర్యం కావాలి. అందుకే దీన్ని ఎంచుకున్న ప్రతి మహిళా తాను నిజంగా అర్హురాలని ప్రశంసలు పొందాలని కోరుకుంటున్నాను. భారతీయ సినీరంగంలో కెరీర్ సురక్షితమనుకొని ఎవరూ ఎంచుకోరు. దీనిలో ఉద్యోగ భద్రత? పని గంటలు? తిరస్కరణ? ఆత్మన్యూన్యత భావం? ఇలా చాలా ఉంటాయి. వాళ్లు కాదని చెప్పినా అది వ్యక్తిగతమైన విషయమే! ఇవన్నీ చూసి కూడా ఇండస్ట్రీలో అవును నాకు ఇదే కావాలని చిత్రసీమలోకి వెళ్లాలనుకునే మహిళలకు అసాధారణమైన ప్రతిభ కావాలి".

## నవ్వులు పంచే 'అనుమాన పక్షి'



''డీజే టిల్లు' తర్వాత మళ్లీ అలాంటి ఓ వినోదాత్మక పాత్రతో రూపొందించిన చిత్రమే 'అనుమాన పక్షి'' అన్నారు నిర్మాత దిల్‌రాజు. రాగ్ మయూర్ హీరోగా విమల్ కృష్ణ తెరకెక్కించిన చిత్రమిది. రాజీవ్ చిలకా, రాజేశ్ జగ్తియాని, హిరాచంద్ దండ్ నిర్మించారు. మెరిన్ ఫిలిప్ కథానాయిక. ప్రిన్స్, రాశి, బ్రహ్మాజీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా మేలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే నిర్మాత దిల్‌రాజు శుక్రవారం హైదరాబాద్‌లో ఈ చిత్రంలోని ''గులాబ్ జామ్'' గీతాన్ని విడుదల చేశారు. శ్రీచరణ్ పాకాల స్వరపరిచిన ఈ పాటకు కిట్టు విస్సాప్రగడ సాహిత్యమందించగా.. రమణ గోగుల ఆలపించారు. ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ.. ''డీజే టిల్లు' తర్వాత విమల్‌తో ఓ సినిమా చేయాలనుకున్నాం. కానీ, కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. మనం రోజూ ఏదో ఒక విషయంలో అనుమాన పడుతూనే ఉంటాం. అలాంటి ఆలోచనతోనే ఈ స్క్రిప్ట్ రెడీ చేశారు. ఈ చిత్రం కొంత చూశా. చాలా వినోదాత్మకంగా ఉంది'' అన్నారు. ''ఇది మంచి వినోదాత్మక సినిమా. చిన్న సైకలాజికల్ సస్పెన్స్ కూడా ఉంటుంది. కచ్చితంగా థియేటర్లో ఓ ఫన్ రైడ్‌లా ఉంటుంది. ఈ సినిమా చూశాక రాగ్ నటన గురించి అందరూ మాట్లాడుకుంటారు'' అన్నారు దర్శకుడు విమల్ కృష్ణ. నిర్మాత రాజీవ్ చిలకా మాట్లాడుతూ.. ''ఇది చాలా వినూత్నమైన సినిమా. ఇలాంటి చిత్రం మరొకటి రాలేదు'' అన్నారు. ఈ కార్యక్రమంలో రాగ్ మయూర్, రాశి, మెరీన్, భరత్, శ్రీచరణ్ పాల్గొన్నారు.

## అప్పుల్ని తగ్గించుకుంటేనే ఆనందం

''ప్రతి ప్రేక్షకుణ్ని ఆలోచింపజేసే సినిమా 'కార్మేని సెల్వం'' అన్నారు నటుడు సముద్రఖని. ఆయన.. గౌతమ్ వాసుదేవ్ మేనన్, లక్ష్మి ప్రియా, అభినయ ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ చిత్రాన్ని రామ్ చక్రి తెరకెక్కించారు. అరుణ్ రంగరాజులు నిర్మించారు. కార్తిక్ కుమార్, కరణ్ చక్రవర్తి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో ఏప్రిల్ 3న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సముద్రఖని మాట్లాడుతూ.. ''మనం జీవితాన్ని చూసే విధానాన్ని ఎన్ని రకాలుగైనా చెప్పొచ్చు. దీంట్లోనూ విభిన్నంగానే చూపించనున్నాం. మనపై ఉన్న బరువుల్ని తగ్గించుకుంటే మన కలల్ని నెరవేర్చుకోవచ్చు అని చెప్పే సినిమా ఇద''న్నారు. ''ప్రతి మధ్యతరగతి కుటుంబానికి కనెక్ట్ అయ్యే చిత్రమిది. ప్రతి ఒక్కరూ తమ అప్పుల్ని తగ్గించుకుని ఆనందంగా ఉండాలని ఈ సినిమాతో చెప్పనున్నాం'' అన్నారు రామ్ చక్రి.


# ఆటే నా పొగరు!




కథానాయకుడు రామ్‌చరణ్.. దర్శకుడు బుచ్చిబాబు సానా కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. ఈ సినిమా ఏప్రిల్ 30న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 'పెద్ది పెహల్వాన్' పేరుతో గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో క్రికెట్‌తో పాటు ఇంకొన్ని ఆటలు మిళితమై ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడీ గ్లింప్స్‌తో కుస్తీ ఆటను పరిచయం చేశారు. ''కుస్తీ అంటే బంతితో బ్యాటుకు ఎదురెళ్లే ఆట కాదురా.. పాణంతో సావుకు ఎదురేళ్లే ఆట'' అనే డైలాగ్‌తో పెహల్వాన్‌లా చరణ్ కుస్తీ కోసం రంగంలోకి దిగడం.. కండలు తిరిగిన దేహంతో మైదానంలో పట్టిన కుస్తీ పట్లు.. ఆఖర్లో గదతో చేసిన విన్యాసాలు.. అన్నీ ఆసక్తి రేకెత్తించేలా ఉన్నాయి. ఆఖర్లో ''చూడుమే.. ఆటే నా పొగరు'' అంటూ చరణ్ పేల్చిన డైలాగ్ ఆకర్షణగా నిలిచింది. ఇది ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే పీరియాడిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. ఇందులో శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, ఛాయాగ్రహణం: ఆర్.రత్నవేలు.

# శ్రీరామనవమి బహుమతి





జపాన్ ప్రేక్షకులకూ, ఆ చిత్ర పరిశ్రమకూ మన కథానాయకులు గత కొన్నేళ్లుగా మరింతగా చేరువయ్యారు. అగ్ర కథానాయకులు నటిస్తున్న సినిమాలు అక్కడ తరచూ అనువాదమై ఆదరణ పొందుతున్నాయి. 'పుష్ప' సినిమాలతో అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్‌కి అక్కడ అభిమానులు ఏర్పడ్డారు. ఆ చిత్ర పరిశ్రమ వర్గాలతో అల్లు అర్జున్‌కి మరింత సాన్నిహిత్యం ఏర్పడింది. శ్రీరామనవమి సందర్భంగా మనవైన సంస్కృతి, సంప్రదాయాల్ని తెలియజేసేలా జపాన్ దేశానికి చెందిన గీక్ పిక్చర్స్ సీఈఓ టొమాట్సు కోసానోకు అల్లు అర్జున్ సీతారామకళ్యాణం చిత్ర పటాన్ని హైదరాబాద్‌లో బహూకరించారు. రామాయణంలోని విలువలతోపాటు, సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతని స్వయంగా వివరించి చిత్రపటాన్ని బహూకరించారు అల్లు అర్జున్. విభిన్న సంస్కృతుల మధ్య అవగాహనని, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంలో కళలు, సినిమాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఈ ప్రయత్నం అందులో భాగమని అల్లు అర్జున్ సన్నిహితులు చెప్పారు. జపాన్‌లో గీక్ పిక్చర్స్ పతాకంపైనే 'పుష్ప' సినిమాలు విడుదలయ్యాయి.

# చికిత జోడీకి స్వర్ణం

## భారత ఆర్చర్ల జోరు



బ్యాంకాక్: ఆసియా కప్ ప్రపంచ ర్యాంకింగ్ ఆర్చరీ స్టేజ్ 1లో భారత కాంపౌండ్ క్రీడాకారులు అదరగొట్టారు. మిక్స్‌డ్ టీమ్‌లో స్వర్ణం సాధించిన భారత్.. మహిళల టీమ్ విభాగంలో రజత పతకంతో మెరిసింది. మిక్స్‌డ్ టీమ్‌లో టాప్ సీడ్ చికిత తానిపర్తి రజత్ చౌహాన్ జోడీ 158156తో ఫాతిన్ నూర్‌ఫతే మహ్మద్ జువైది (మలేసియా) జంటను చిత్తుచేసి బంగారు పతకం దక్కించుకుంది. పురుషుల వ్యక్తిగత విభాగంలో క్లీన్‌స్వీప్ చేసింది. భారత కాంపౌండ్ ఆర్చర్లు ఉదయ్ కాంబోజ్, ప్రథమేశ్ జాకర్, రజత్ చౌహాన్ వరుసగా స్వర్ణ, రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో చికిత, రాజ్ కౌర్, తేజల్ సాల్వేలతో కూడిన భారత జట్టు రజతం సాధించింది. ఫైనల్లో భారత్ 227229తో కజకిస్థాన్ చేతిలో ఓడింది. రికర్వ్ విభాగంలో భారత్‌కు రెండు రజత పతకాలు లభించాయి. మహిళల వ్యక్తిగత ఫైనల్లో రిద్ధి ఫోర్ 26తో ఒయున్ (మంగోలియా) చేతిలో ఓడి రజతం సాధించింది. పురుషుల టీమ్ ఫైనల్లో భారత జట్టు 2730తో కజకిస్తాన్ చేతిలో పరాజయం చవిచూసింది. దేవాంగ్ గుప్తా, సుఖ్‌చైన్ సింగ్, జుయెల్ సర్కార్‌ల బృందానికి రజత పతకం లభించింది. ఈ టోర్నీలో భారత్ 2 స్వర్ణాలు, 4 రజతాలు, 4 కాంస్యాలు సహా మొత్తం 10 పతకాలు గెలుచుకుంది.

# హాకీకి గుర్జంత్ వీడ్కోలు



రెండుసార్లు ఒలింపిక్ పతకం గెలిచిన భారత హాకీ జట్టులో సభ్యుడైన గుర్జంత్ సింగ్ ఆటకు వీడ్కోలు పలికాడు. గత ఏడాది వెన్ను గాయం కారణంగా జట్టుకు దూరమైన 31 ఏళ్ల గుర్జంత్.. తర్వాత మళ్లీ చోటు దక్కించుకోలేకపోయాడు. 2017లో అరంగేట్రం చేసిన ఈ ఫార్వర్డ్.. 130 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 33 గోల్స్ కొట్టాడు. 2022 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో భారత్ స్వర్ణం గెలవడంలో కీలకపాత్ర పోషించిన గుర్జంత్.. 2020 టోక్యో, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకాలు గెలిచిన జట్లలో ఉన్నాడు. "గత ఏడాది జూన్‌లో జరిగిన ప్రో హాకీ లీగ్ తర్వాత వెన్ను గాయం కారణంగా ఆటకు దూరమయ్యా. పునరాగమనం చేసి హాకీ ఇండియా లీగ్‌లో ఆడినా.. సీనియర్ జట్టులోకి రాలేకపోయాను. అందుకే హాకీకి వీడ్కోలు పలికేందుకు ఇదే సరైన సమయమని భావించా" అని గుర్జంత్ తెలిపాడు.

# ఐపీఎల్‌కు 'లంక' కష్టాలు




మరికొన్ని గంటల్లో ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభంకానుండగా.. శ్రీలంక ఆటగాళ్ల ఫిట్‌నెస్ సమస్యలు పలు ఫ్రాంచైజీలను కలవరపెడుతున్నాయి. ముఖ్యంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) జట్లకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఫిట్‌నెస్ పరీక్షలో విఫలమవడంతో పేసర్ నువాన్ తుషారకు శ్రీలంక క్రికెట్ బోర్డు (ఎస్ఎల్‌సీ) నిరభ్యంతర పత్రం (ఎన్వోసీ) నిరాకరించింది. దీంతో శనివారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే ఆరంభ పోరులో ఆర్సీబీకి అతని సేవలు అందుబాటులో ఉండట్లేదు. ఒకవేళ తర్వాతి పరీక్షలో కూడా విఫలమైతే.. ఈ సీజన్ మొత్తానికి అతను దూరం కావచ్చు. ఇప్పటికే యశ్ దయాళ్ లీగ్ నుంచి వైదొలగడం.. హేజిల్‌వుడ్ ఆడడంపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో తుషార గైర్హాజరీ ఆర్సీబీకి ప్రతికూలాంశమే. మరోవైపు మతీశ పతిరన (కేకేఆర్), వనిందు హసరంగ (లఖ్‌నవూ సూపర్ జెయింట్స్) కూడా గాయాల కారణంగా ఫిట్‌నెస్ పరీక్షలకు హాజరవలేదు.

గత ఆటగాళ్ల వేలంలో రూ.18 కోట్లకు అమ్ముడైన పతిరన.. ఈ ఏడాది టీ20 ప్రపంచకప్‌లో పిక్క గాయానికి గురయ్యాడు. పతిరన, హసరంగలకు ఎన్వోసీలు రావాలంటే ముందుగా ఫిట్‌నెస్ నిరూపించుకోవాలి. ఇప్పటికే హర్షిత్ రాణా గాయపడి ఐపీఎల్‌కు దూరం కావడంతో ఇబ్బంది పడుతున్న కేకేఆర్‌కు పతిరన గైర్హాజరీ మరింత ఇబ్బందికరమే.

# వచ్చేసింది.. ఐపీఎల్ మెరుపుల మేళా

### నేటి నుంచే ఐపీఎల్-19
### తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌తో ఆర్సీబీ ఢీ
### రా.7.30 నుంచి

మా జట్టు గొప్పంటే మా జట్టు గొప్ప అనే పంతాలు.. ఈసారి మా టీమ్‌దే టైటిల్ అనే పందేలు.. సాయంత్రం కాగానే క్రికెట్ ప్రేమికులందరినీ టీవీల ముందు కూర్చోబెట్టే హోరాహోరీ సమరాలు.. వచ్చే రెండు నెలలు సందడే సందడి. మెరుపుల మేళాకు రంగం సిద్ధమైంది. అభిమానులను ఉర్రూతలూగించే టీ20 ధమాకా ఐపీఎల్ వచ్చేసింది. నేటి నుంచే ఐపీఎల్19. ఇన్ని రోజులూ జాతీయ జట్టుకు కలిసి ఆడిన సహచరులు.. ప్రత్యర్థులు కాబోతున్నారు. ప్రత్యర్థులు సహచరులుగా మారుతున్నారు. పది జట్లు, 74 మ్యాచ్‌లు, ఒక ట్రోఫీ.. అపరిమిత వినోదం పక్కా! శనివారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఢీకొంటుంది.



ఐపీఎల్ 19వ సీజన్‌కు వేళైంది. అసలు సిసలు టీ20 మజాను అందించేందుకు పది జట్లు సై అంటున్నాయి. శనివారం బెంగళూరుసన్‌రైజర్స్ మ్యాచ్‌తో లీగ్ ఆరంభం కాబోతోంది. పదేళ్ల ముందు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన సన్‌రైజర్స్, రెండో కప్పు గెలవాలని పట్టుదలతో ఉండగా.. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ నిరుడు ఐపీఎల్ టైటిల్ కలను నెరవేర్చుకున్న ఆర్సీబీ, ట్రోఫీని నిలబెట్టుకోవాలని చూస్తోంది. రికార్డు స్థాయిలో అయిదు ఐపీఎల్ ట్రోఫీలు గెలిచిన చెన్నై సూపర్‌కింగ్స్, ముంబయి ఇండియన్స్.. ఒకప్పటి ఆధిపత్యాన్ని చూపించాలని, తమ టైటిళ్ల ఖజానాకు మరో ట్రోఫీని జత చేయాలనే పట్టుదలతో ఉన్నాయి. రహానె నేతృత్వంలోని కోల్‌కతా గత ఏడాది పేలవ ప్రదర్శనను అధిగమించి, నాలుగో టైటిల్‌పై గురిపెట్టింది. కొత్త కెప్టెన్ రియాన్ పరాగ్ నాయకత్వంలో పుంజుకోవాలని రాజస్థాన్ రాయల్స్ చూస్తోంది. నిరుడు జట్టు రాతను మార్చి ఫైనల్‌కు చేర్చిన శ్రేయస్ అయ్యర్.. ఈసారి తమకు తొలి కప్పు అందిస్తాడని పంజాబ్ ఆశిస్తోంది. అక్షర్ సారథ్యంలోని దిల్లీ, పంత్ నాయకత్వంలోనిని లఖ్‌నవూ జట్లు కూడా ఐపీఎల్ ట్రోఫీ కలను నెరవేర్చుకోవాలన్న ఆశతో ఉన్నాయి. లీగ్‌లో అడుగు పెట్టిన తొలి ఏడాదే టైటిల్ నెగ్గి.. ఆ తర్వాత కూడా నిలకడగా రాణిస్తున్న గుజరాత్ టైటాన్స్.. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో మరోసారి మెరుగైన ప్రదర్శన చేయాలని చూస్తోంది. గతేడాది ఆర్సీబీ విజయోత్సవాల్లో చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది అభిమానులు మరణించారు. ఈ నేపథ్యంలో వారికి సంతాప సూచకంగా ఈసారి ఐపీఎల్ ఆరంభోత్సవాన్ని నిర్వహించట్లేదు.

**ఆర్సీబీ నిలబెట్టుకుంటుందా?**

తొలి ఐపీఎల్ నుంచి పోరాడుతున్నా.. 18 ఏళ్లకు టైటిల్ గెలిచిన రజత్ పాటీదార్ సారథ్యంలోని బెంగళూరుకు ఈసారి కప్ నిలబెట్టుకోవడమనే ఓ కొత్త సవాల్ ఎదురు కానుంది. ఎప్పటిలాగే ఆ జట్టు స్టార్ విరాట్ కోహ్లిపైనే ఆర్సీబీ ఆధారపడనుంది. గత సీజన్లో 15 మ్యాచ్‌ల్లో 657 పరుగులు చేసిన కోహ్లి.. కెరీర్ చరమాంకంలో ఉన్నాడు. అతడు ఈసారి ఎలాంటి ప్రదర్శన చేస్తాడో చూడాలి. గత ఏడాది 15 మ్యాచ్‌ల్లో 312 పరుగులు చేసిన కెప్టెన్ రజత్ పాటీదార్ రాణించడం కూడా ఆర్సీబీకి చాలా ముఖ్యం. ఫిల్ సాల్ట్, జాకబ్ బెతెల్, రొమారియో షెఫర్డ్, టిమ్ డేవిడ్ లాంటి విదేశీ స్టార్లతో.. కృనాల్ పాండ్య, జితేశ్ శర్మ, భువనేశ్వర్ కుమార్ లాంటి దేశీ ఆటగాళ్లతో ఆర్సీబీ మెరుగ్గానే కనిపిస్తోంది.

నిరుడు టైటిల్ గెలిచిన జట్టులో 17 మందిని ఆర్సీబీ ఈసారి కూడా కొనసాగించింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ నుంచి వచ్చిన వెంకటేశ్ అయ్యర్, తొలిసారి ఐపీఎల్ ఆడబోతున్న జాకబ్ డఫీ ఈసారి బెంగళూరు జట్టులో కొత్త ముఖాలు. 2025 ఐపీఎల్‌లో ఆర్సీబీ విజయంలో కీలకపాత్ర పోషించిన ఆస్ట్రేలియా పేసర్ హేజిల్‌వుడ్.. ఈ ఏడాది ఆరంభంలో కొన్ని మ్యాచ్‌లకు దూరం కావడం ఆ జట్టుకు దెబ్బే. యశ్ దయాళ్ సైతం వ్యక్తిగత కారణాలతో టోర్నీలో ఆడని నేపథ్యంలో అనుభవజ్ఞుడు భువనేశ్వర్‌పై అదనపు భారం పడనుంది. గతేడాది సొంతగడ్డ అవతల ఆడిన 7 మ్యాచ్‌ల్లోనూ గెలిచిన బెంగళూరు.. చిన్నస్వామిలో మాత్రం 5 మ్యాచ్‌ల్లో రెండు విజయాలే సాధించగలిగింది. ఈసారి టోర్నీ తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌పై ఎలా ఆడుతుందనేది ఆసక్తికరం.

**సన్‌రైజర్స్.. అంత తేలిక కాదు**

విధ్వంసకారులు ఉన్నా, అంచనాలు అందుకోలేక గతేడాది ఆరో స్థానంతో ముగించిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. బెంగళూరుతో తొలి మ్యాచ్‌లో నెగ్గి టోర్నీని ఘనంగా ఆరంభించాలని ఆ జట్టు చూస్తోంది. ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటున్న కెప్టెన్ ప్యాట్ కమిన్స్ జట్టుతో చేరినా.. కొన్ని మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. దీంతో జట్టును వికెట్‌కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ నడిపించబోతున్నాడు. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, క్లాసెన్, ఇషాన్ కిషన్, లివింగ్‌స్టన్ లాంటి హిట్టర్లతో భీకరంగా కనిపిస్తున్న సన్‌రైజర్స్.. మరోసారి భారీ స్కోర్లపై కన్నేసింది. ఆ జట్టు ఈసారి 300 స్కోరు చేస్తే ఆశ్చర్యపోనక్కర్లేదు. బ్యాటింగ్‌తో పోలిస్తే బౌలింగ్‌లో ఆ జట్టు బలహీనంగా కనిపిస్తోంది. ప్రభావవంతంగా బౌలింగ్ చేయగలిగే దేశీ స్టార్లు జట్టులో లేరు. జైదేవ్ ఉనద్కట్, హర్షల్ పటేల్‌లలో స్థిరత్వం లేదు. స్పిన్నర్లు జీషన్ అన్సారి, హర్ష్ దూబె ఎలా రాణిస్తారో చూడాలి. జట్టులోకి కొత్తగా వచ్చిన లివింగ్‌స్టన్ నుంచి జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శనను ఆశిస్తోంది.

బెంగళూరుతో ఇప్పటిదాకా 25 మ్యాచ్‌ల్లో తలపడిన సన్‌రైజర్స్ 13 మ్యాచ్‌ల్లో గెలిచింది. ఆర్సీబీ 11 నెగ్గింది. ఒక మ్యాచ్ రద్దయింది. చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరు, సన్‌రైజర్స్ 9 మ్యాచ్‌ల్లో పోటీపడితే.. ఆర్సీబీ అయిదింట్లో గెలిచింది. సన్‌రైజర్స్ మూడు నెగ్గింది. ఒక మ్యాచ్ రద్దయింది.

**ఐపీఎల్‌లో......**

**అత్యధిక పరుగులు: విరాట్ కోహ్లి (8661, బెంగళూరు)**

**అత్యధిక వికెట్లు: యుజ్వేంద్ర చాహల్ (221, పంజాబ్)**

**అతి పెద్ద ఛేదన: పంజాబ్, 262 (2024లో కోల్‌కతాపై)**

**అత్యధిక జట్టు స్కోరు: హైదరాబాద్, 287/3 (2024లో బెంగళూరుపై)**

**అత్యధిక వ్యక్తిగత స్కోరు: 175, క్రిస్ గేల్ (2013లో పుణెపై)**

**ఈసారి ఎలా మొదలుపెడతారో..**

2024 ఐపీఎల్ సీజన్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పరుగుల మోత మోగించింది. ఒకే సీజన్లో 250+ స్కోర్లు మూడుసార్లు సాధించిన తొలి జట్టుగా నిలిచింది. గత ఏడాది భారీ అంచనాలతో బరిలో దిగిన ఎస్ఆర్‌హెచ్.. రాజస్థాన్ రాయల్స్‌తో తొలి మ్యాచ్‌లోనే చెలరేగిపోయింది. ఇషాన్ కిషన్ మెరుపు శతకంతో ఏకంగా 286 పరుగులు సాధించి లీగ్‌లో రెండో అత్యధిక స్కోరును నమోదు చేసింది. అయితే తర్వాత ఆ స్థాయి ప్రదర్శన చేయలేకపోయిన సన్‌రైజర్స్.. ప్లేఆఫ్స్ కూడా చేరలేకపోయింది. అయినప్పటికీ ఈసారి కూడా హైదరాబాద్‌పై భారీ అంచనాలే ఉన్నాయి. ఇప్పటికే భీకరంగా ఉన్న జట్టుకు లివింగ్‌స్టన్ లాంటి మరో విధ్వంసక బ్యాటర్ తోడవుతున్నాడు. కాబట్టి ఈసారి 300 స్కోరును కొట్టే అవకాశాలను కొట్టిపారేయలేం. బ్యాటింగ్‌కు అనుకూలించే చిన్నస్వామి స్టేడియంలో, బలహీనమైన బౌలింగ్ దళం ఉన్న బెంగళూరును ఎదుర్కొని తొలి మ్యాచ్‌లోనే ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్లు చెలరేగిపోతే ఆశ్చర్యం లేదు.

**తుది జట్లు (అంచనా)**.......

బెంగళూరు: విరాట్ కోహ్లి, ఫిల్ సాల్ట్, దేవ్‌దత్ పడిక్కల్, రజత్ పాటీదార్ (కెప్టెన్), జితేశ్ శర్మ, జాకబ్ బెతెల్/టిమ్ డేవిడ్, రొమారియో షెఫర్డ్, కృనాల్ పాండ్య, జాకబ్ డఫీ, భువనేశ్వర్ కుమార్, సుయాశ్ శర్మ.

సన్‌రైజర్స్: అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్ (కెప్టెన్), క్లాసెన్, లివింగ్‌స్టన్, నితీశ్ కుమార్‌రెడ్డి, అనికేత్ వర్మ, సలీల్ అరోరా/హర్ష్ దూబె, బ్రైడన్ కార్స్, హర్షల్ పటేల్, జైదేవ్ ఉనద్కత్.



# ధోని ఆట.. అభిమానులకు 'విన్'దు భోజనమే

ధోని అప్పుడు ఒక సెన్సేషన్..
ధోని ఇప్పుడు ఒక ఎమోషన్
ధోని అప్పుడు ఒక ఇన్నోవేషన్..
ధోని ఇప్పుడు ఒక స్పెషల్ అకేషన్
ధోని అప్పుడు ఒక ధనాధన్..
ధోని ఇప్పుడు ఒక మారథాన్!
అతడు మైదానంలో కనిపిస్తే చాలు..
అభిమానులకు పూనకాలే..
ఒక్క సిక్స్ కొడితే చాలు..
ఫ్యాన్స్‌కు 'విన్'దు భోజనమే..!
అదీ ఇప్పటికీ ధోనికున్న క్రేజ్..



ఐపీఎల్ (IPL) 19 సీజన్ శనివారం నుంచే ప్రారంభం కానుంది. తమ అభిమాన క్రికెటర్ ఎం.ఎస్.ధోనిని (MS Dhoni) మైదానంలో చూడడానికి ఫ్యాన్స్ అంతా వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇదే తనకు ఇక ఆఖరు సీజన్ అని వార్తలు వస్తుండటంతో అభిమానులు కనులారా 'మిస్టర్ కూల్'ను చూద్దామని ఉవ్విళ్లూరుతున్నారు. అతడి బ్యాట్ నుంచి రెండు, మూడు సిక్స్‌లు వస్తే చాలు.. చూసి ఉబ్బితబ్బిబ్బవుదామనుకుంటున్నారు.

**ఏజ్ పెరిగినా తగ్గని క్రేజ్..** ప్రస్తుత ఐపీఎల్‌లో అందరికంటే అతి ఎక్కువ వయసున్న క్రికెటర్ ధోనినే. అభిషేక్ శర్మ (Abhishek Sharma), ఇషాన్ కిషన్ (Ishan Kishan), సంజు శాంసన్ (Sanju Samson), వైభవ్ సూర్యవంశీ (Vaibhav Suryavanshi) ఇలా ఎంతమంది పవర్ హిట్టర్లున్నా.. ధోని ఫ్యాన్ బేసే వేరు. ధోని సైతం గత సీజన్‌లో లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి అభిమానులను అలరించే ప్రయత్నం చేశాడు. ఈసారి కొత్త రక్తంతో బరిలోకి దిగుతున్న చెన్నైకి ధోనినే 'పెద్ద' దిక్కు.

**'ఇంపాక్ట్' చూపిస్తాడా..** ఐపీఎల్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనపై పలువురు ఆటగాళ్లు పెదవివిరుస్తున్న విషయం తెలిసిందే. అయినా 2027 వరకు దీనిపైన రివ్యూ ఉండదని బీసీసీఐ (BCCI) ప్రకటించింది. ఈ నేపథ్యంలో ధోని ఈసారి ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగే అవకాశాలున్నాయి. సంజు శాంసన్ (Sanju Samson) చెన్నై సూపర్ కింగ్స్ (Chennai Super Kings) జట్టులోకి రావడంతో కీపింగ్ బాధ్యతల నుంచి ధోని తప్పుకోవచ్చు. కేవలం ఫినిషర్‌గానే బరిలోకి దిగొచ్చు అనే ఊహగానాలు వినిపిస్తున్నాయి. అయితే అతడు ఈసారి కాస్త ముందుగా బ్యాటింగ్‌కు రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి ఏళ్లు గడుస్తున్నా.. ధోనిలో ఇంకా షాట్ కెపాసిటీ తగ్గలేదు.



**సూపర్ గ్రేట్ ఫినిషర్..** గత సీజన్‌లో ప్లేఆఫ్స్‌కు చేరడంలో చెన్నై విఫలమైంది. ఈసారి ఎలాగైనా మెరుగైన ప్రదర్శన చేయాలని జట్టు చూస్తోంది. అందుకతగ్గట్లే యాజమాన్యం జట్టులో యువ రక్తానికి పెద్ద పీట వేసింది. ఈ నేపథ్యంలో గ్రేట్ ఫినిషర్‌గా పేరున్న ధోని.. ఈ సీజన్‌లో పలు మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడి ఐపీఎల్ కెరీర్‌ను కూడా గొప్పగా ముగించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

**బ్యాట్ వదిలినా.. అనుబంధం ఆగదు!...** ధోని ఒకవేళ ఈ సీజన్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించినా.. చెన్నై సూపర్‌కింగ్స్‌తో తన అనుబంధాన్ని కొనసాగించే అవకాశముంది. మెంటార్‌గానో, కోచ్‌గానో అతడు సేవలందించొచ్చు. చెన్నైని ఇప్పటికే అయిదుసార్లు విజేతగా నిలిపిన ధోని.. ఇటీవల ట్రైనింగ్ సెషన్‌లో కోచ్‌గా అవతారమెత్తాడు. యువ క్రికెటర్లకు కీపింగ్, బ్యాటింగ్‌లో మెలకువలు నేర్పుతూ కనిపించాడు. దీన్నిబట్టి ధోని భవిష్యత్తు ప్రణాళిక మీద ఫ్యాన్స్, క్రికెట్ విశ్లేషకులు ఇప్పటికే ఓ అంచనాకు వచ్చేశారు.

# మారిన్‌పై చాలా కోపమొచ్చేది

కొందరు ప్రత్యర్థులు మన ప్రయాణంలో భాగమవుతారని.. అలాంటి వారిలో స్పెయిన్ బ్యాడ్మింటన్ దిగ్గజం కరోలినా మారిన్ ఒకరు అని భారత స్టార్ షట్లర్ పీవీ సింధు వ్యాఖ్యానించింది. మారిన్ ఆటకు వీడ్కోలు పలికిన నేపథ్యంలో సింధు భావోద్వేగ ప్రకటన చేసింది. "మేమిద్దరం ఎన్నో మ్యాచ్‌ల్లో పోటీపడ్డాం. కొందరు ప్రత్యర్థులు మన క్రీడా ప్రయాణంలో భాగమవుతారు. అలాంటి వారిలో కరోలినా ఒకరు. కోర్టులో తప్పుదోవ పట్టించేలా సాగే తన ప్రవర్తన, అరుపుల వల్ల నాకు చాలా కోపం వచ్చేది. కానీ తర్వాత పరస్పరం గౌరవించుకున్నాం. ఒకసారి మాడ్రిడ్‌లో మేమిద్దరం కాఫీ తాగుతూ చక్కగా మాట్లాడుకున్నాం. బ్యాడ్మింటన్ ప్రపంచం నీ ఆటను మరిచిపోదు. నేనూ మరిచిపోలేను" అని సింధు చెప్పింది. 2016 ఒలింపిక్స్, 2018 ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో సింధును మారిన్ బోల్తా కొట్టించి టైటిల్ ఎగరేసుకుపోయింది.

